
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
# వార్త
మంగళవారం 17, ఫిబ్రవరి 2026 | 16 పేజీలు



16వ పేజీలో...


## జూపల్లి ఎన్నిక ఏకగ్రీవం

### ప్రశాంతంగా ప్రమాణస్వీకారం

### మిన్నంటిన అభిమానుల హర్షధ్వనాలు

అశ్వారావుపేట, ప్రభాతవార్త

జూపల్లి దంపతుల పదవీ ప్రమాణ స్వీకారం సోమవారం నాడు ఇక్కడి మున్సిపల్ కార్యాలయంలో అత్యంత ఆడంబరంగా పూర్తయింది. ఛైర్‌పర్సన్‌గా జూపల్లి శశికళ, వైస్ ఛైర్మెన్‌గా










# గాయపడ్డ స్నేహితుడికి ఆర్థిక సహాయం

*తల్లాడ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త*

మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన తేళ్ళూరి బాలకృష్ణ



ఇటీవల రోడ్డు ప్రమాదంలో చికిత్స పొంది ఇంటికి చేరుకోగా అతని స్నేహితులు రూ. 20 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. రోడ్డు ప్రమాదంలో మోకాలికి సర్జరి చేసుకుని ఇబ్బందులు పడుతుండగా గమనించిన అతని స్నేహితులు గుండ్ల బాలకృష్ణ, గుండ్ల రమేష్, ఇస్నేపల్లి నరసింహారావు, చల్లా మురళీలు బాలకృష్ణకు ఆర్థిక సహాయం అందజేశారు.

# చైర్మన్‌కు తల్లాడ నాయకుల సన్మానం

*తల్లాడ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త*

కల్లూరు మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన ధరావత్ మోహన్‌నాయక్ ను తల్లాడ మండలానికి చెందిన నాయకులు దుండేటి వీరారెడ్డి, గణేశుల రవి, కోడూరి రాము, న్యాయవాది సన్మానించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఆయన గెలుపు కోసం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా అతనికే చైర్మన్ పదవి దక్కడంతో నాయకులు కల్లూరు వెళ్ళి మోహన్‌ను సన్మానించి, అభినందనలు తెలిపారు.



# విద్యార్థులు పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి

## కామేపల్లి కళాశాల ప్రిన్సిపల్ బిజె విద్యాసాగర్

*కామేపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:*

విద్యార్థులు పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలను సాధించి ఆదర్శంగా నిలవా లని కామేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశా ల ప్రిన్సిపాల్ బిజె విద్యాసాగర్ పిలుపుని చ్చారు.సోమవారం కళాశాలలో నిర్వహిం చిన



ద్వితీయ సంవత్సరం విద్యార్థుల వీ డ్కోల్ కార్యక్రమంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.రానున్న వార్షిక పరీక్షల్లో విద్యార్థులందరూ ఉత్తమ ఫలి తాలు సాధించాలని కోరారు.కష్టపడితే సాధించనిది ఏదీ లేదని పట్టుదలతో చదివినట్లయితే రానున్న వార్షిక పరీక్షల్లో నే కాకుండా భవిష్యత్తు చదువుల్లో కూడా ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నతమైన స్థానానికి చేరుకుంటారని అన్నారు.ఈ స మావేశంలో విద్యార్థిని విద్యార్థులు కళాశా లకు సంబంధించి వారి అనుభవాలను గుర్తు చేసుకోవటంతో పాటు అధ్యాపకులు వారి పట్ల చేస్తున్న కృషికి కృతజ్ఞతలు తె లిపారు.అనంతరం విద్యార్థిని విద్యార్థులు ఆటపాటలతో అలరించారు.ఈ కార్యక్ర మంలో కళాశాల అధ్యాపకులు,అధ్యాపకే తర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొ న్నారు.

# అధిక యూరియా వాడకం వలన కలిగేఅనర్థాలపై రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్

## కామేపల్లి ఏఓ బి.తారా దేవి

*కామేపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:*



కామేపల్లి మండల పరిధిలోని కామేపల్లి, పాత లింగాల, కొమ్మినేపల్లి రైతు వేదికల లో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ మంగ ళవారం నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి బి.తారా దేవి సోమవారం తెలిపారు. వివిధ పంటలలో అధిక యూరియా వాడకం వలన కలిగే దుష్పరిణా మాలు,యాసంగి పంటకాలం లో వరికి ప్రత్యామ్నాయంగా అభ్యుదయ రైతు అనుభవాలు,పుచ్చకాయ సాగు, వేసవిలో కూర గాయల సాగుపై శాస్త్రవేత్త లు కాన్ఫరెన్స్ లో సలహాలు,సూచనలు చేస్తారని తెలిపారు.ఉదయం 10 గంటల కు జరిగే కాన్ఫరెన్స్ లో రైతులంతా పాల్గొ నాలని కోరారు.రైతులు తమ సందేహాల ను శాస్త్రవేత్తల ద్వారా నివృత్తి చేసుకోవ చ్చు నన్నారు.ఈ సదవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# కామేపల్లి గురుహరిహర క్షేత్రంలో మహా అన్నదానం

## పూర్ణాహుతితో ముగిసిన కళ్యాణోత్సవాలు

## భక్తుల ఆనంద నృత్యాలతో సాగిన శివపార్వతుల ఊరేగింపు

*కామేపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:*

కామేపల్లి లోని గురు హరిహర క్షేత్రంలో గత మూడు రోజులుగా నిర్వహించిన శివ కళ్యాణోత్స వాలు సోమవారం మహా పూ ర్ణాహుతితో ముగిశాయి.ఈ సందర్భంగా మందిరంలో పూజలు,అభిషేకాలు, రుద్ర హోమాలు నిర్వహించిన అనంతరం పూర్ణాహుతిని జరిపారు.అనంతరం 1000 మందికి పైగా భక్తులకు అన్నదా నం చేశారు.సాయంత్రం విద్యుత్ దీపాల తో అలంకరించినపూల రథంలో శివ పార్వతులను గ్రామంలో భక్తులు సాంప్ర దాయ నృత్యాలు కోలాటాల నడుమ వైభవంగా ఊరేగింపు జరిపారు. కోలాహాలంగా పండుగ వాతావరణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అవధా నులు బలగం భార్గవ శర్మ, సాయిరామ కృష్ణ,బుజ్జయ్య,చిన్నారి, ప్రముఖ ఉపన్యా సకులు రామానుజ దాస్,నెహ్రూ తో పాటు భక్త మండలి అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ,సర్పంచ్ అజ్మీర బుల్లి హరినాయక్, మాజీ సర్పంచ్ అజ్మీర రాందాస్ నాయక్, బండి శ్రీనివాస్, దమ్మాలపాటి శివాజీ, కేశగాని నాగయ్య,వెంకటేశ్వర్లు,ఏవో బి. తారా దేవి, ఏ ఈ ఓ పి.వేదిత,మహంకా ళి రామ నర్సయ్య,ఆంగోత్ రమేష్,బాలాజీ,భూక్య శ్రీను నాయక్, శ్రీనివాస్,మనోజ్, నాగేష్,కోటగిరి రాము,నాగు బండి హనుమంతరావు, జి.రవి,డాక్టర్ పూజల శివ కృష్ణ, మోసం యుగంధర్, సాయి, అజ్మీర బద్రు,కేశగా ని శ్రీనివాస్ గౌడ్,గ్రామస్తులు, మహిళలు, యువజనులు, భక్తులు విరివిగా పాల్గొ న్నారు.






# రోడ్డు ప్రమాదంలో బత్తుల సోమయ్య దంపతులకు తీవ్రగాయాలు

*కూసుమంచి, ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త) :*



తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక నాయకుడు బత్తుల సోమయ్య కారుప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. సోమవారం ఉదయం కూసుమంచి శివాలయానికి ఖమ్మంనుంచి తన సతీమణి రిటైర్డ్ ఉపాధ్యాయురాలు పంకజతో కలిసి వస్తుండగా కూసుమంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద రోడ్డు దాటుతున్న స్కూటీని ఢీకొట్టడంతో అదుపుతప్పిన సోమయ్య కారు పక్కనే ఉన్న డ్రైనేజీవెంట చెట్టుకు ఢీకొని ఆగింది. వెంటనే స్థానికులు కారులో ఉన్న సోమయ్య దంపతులను బయటకు తీసి పోలీసులకు సమాచారం అందించారు. ఎయిర్ బ్యాగులు ఓపెన్ కావడంతో ప్రాణాపాయం తప్పింది. భార్య పంకజకు కూడా చేయి విరిగింది. తీవ్ర గాయాలపాలైన సోమయ్య దంపతులను ఆంబులెన్స్ సహాయంతో ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. కారు ఢీకొట్టిన స్కూటీపై ఉన్న దంపతులు కూసుమంచి మాజీ సర్పంచ్ చెన్నమోహన్ అత్తమామలుగా స్థానికులు తెలిపారు. వారికి కూడా తీవ్ర గాయాలైనట్లు సమాచారం.

# కే ఓసి లో కేబుల్ చోరీ

*టేకులపల్లి ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :*

మండలంలోని కే ఓ సి లో రెండు రోజుల క్రితం 200 మీటర్ల కేబులు చోరీ అయింది. పాత ఎస్ వి ఈ సి క్యాంప్ సమీపం లో ఘటన జరిగింది..గతం లో కూడా కేబుల్ తో పాటుగా కాల్విన్ స్క్రాప్ చోరీ జరిగిన సంఘటనలు ఉన్నాయి.

# అక్రమంగా తరలిస్తున్న డీజిల్ పట్టివేత

*దమ్మపేట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:*

అక్రమంగా సరిహద్దులు దాటిస్తున్న డీజిల్‌ను దమ్మపేట పోలీస్‌లు సోమవారం పట్టుకున్నారు. పోలీస్‌లు మందలపల్లి క్రాస్‌రోడ్ వద్ద తనిఖీలు చేస్తుండగా ఆంధ్రాలోని వేగవరం ప్రాంతం నుండి ఎటువంటి సరైన ద వపత్రాలు లేకుండా దమ్మపేట వైపు తరలిస్తున్న 600ల లీటర్‌ల డీజిల్‌ను, ఎర్టిగా కార్, ఇద్దరు వ్యక్తులను పట్టుకొని అదుపులోకి తీసుకున్నారు. అనం తరం తదుపరి చర్యల నిమిత్తం వారిని సివిల్ సప్లై డిపార్ట్‌మెంట్‌కు అప్పగిం చినట్లు ఎసఐ తెలిపారు. ఈ క్రమంలో ఎసఐ సాయి కిషోర్ రెడ్డి మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అనుమతి లేకుండా ఎటువంటి అక్రమ రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.




# మౌలిక వసతులు కల్పించాలని ఐటీడీఏ పీవోకి గిరిజన గ్రామాల ప్రజల వినతి

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** బూర్గంపహాడ్ మండలంలోని ఆదివాసి గ్రామాలైన చింతకుప్ప శ్రీరాంపురం పాయం ఎస్టి కాలనీ గిరిజన గ్రామాలకు మౌలిక వసతులు కల్పించాలని భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్ కు సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా గ్రామస్తులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. తమ చొరవ పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు చొరవతోనే గ్రావెల్ రోడ్లు పోయించారని అలాగే. మీ ఆదేశాలతో ఇటీవల కరెంటు పనులు ఏర్పాటు చేసేందుకు విద్యుత్ శాఖ అధికారులు శంకుస్థాపన చేసిన ఫారెస్ట్ అధికారులు అడ్డు చెప్పడంతో అభ్యంతరంగా నిలిచిపోయిందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. విద్యుత్ సౌకర్యం కల్పించేలా చొరవ తీసుకోవాలని కోరారు. ఈ రెండు గ్రామాలలో ప్రైమరీ పాఠశాల ,ఆరోగ్య ఉప కేంద్రం ఏర్పాటు చేయాలని, గ్రామాల్లో మంచినీటి సదుపాయం కొరకు బోర్లు వేసిన వాటి నుంచి సరిగ్గా నీరు అందక ఇబ్బంది పడుతున్నామని



మిషన్ భగీరథ పైపులు ద్వారా మంచినీటి సౌకర్యం అందించాలని కోరారు. గిరిజన గ్రామస్తుల వినతిని సానుకూలంగా స్పందించి వీలైనంత తొందరలో తన వంతు ప్రయత్నం చేస్తానని అన్నారని గిరిజన గ్రామస్తులు తెలిపారు.




## రహదారి దుస్థితిపై "ధర్నా"

– దుమ్ముగూడెం మండలంలో నేడు ధర్నాకు పిలుపునిచ్చిన యువత

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** భద్రాచలం చర్ల ప్రధాన రహదారి అత్యంత దారుణంగా తయారయింది అడుగడుగున రహదారి గోతులు మయంగా మారింది ఆ రహదారిపై ప్రయాణించే ప్రయాణికులు నరకం ఏంటో చూస్తున్నారు అంతేకాకుండా ఆ రహదారిపై ప్రయాణించి తిరిగి ఇంటికి చేరుకుంటామనే గ్యారెంటీ లేదు ఎన్నో ప్రాణాలు ఇసుక లారీల పుణ్యమా గాలిలో కలిసిపోతున్నాయి ఇసుక లారీలు రోడ్లను ధ్వంసం చేస్తూ ప్రయాణికులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి ఎన్నిసార్లు వివిధ పార్టీలు సంఘాల ఆధ్వర్యంలో ధర్నాలు చేసినా పత్రికలు గగ్గోలు పెట్టినా ప్రభుత్వం లో చలనం లేకపోవడంతో దుమ్ముగూడెం మండల యువత అందుకు నడుం బిగించి మంగళవారం ధర్నాకు పిలుపునిచ్చింది ప్రజలు స్వచ్ఛందంగా దుకాణాలు వ్యాపారాలు బంద్ చేసి ధర్నాలో పాల్గొనాలని పిలుపునిచ్చారు రహదారి సమస్యకు ఒక పరిష్కారం దొరికే దాకా రహదారి దుస్థితి పాలకుల దృష్టికి అధికారుల దృష్టికి చేరే దాకా వదిలే ప్రసక్తి లేదని ప్రజా సమస్యలు పట్టించుకోని ప్రభుత్వాలు ఎందుకని యువత ఈ ధర్నాకు పిలుపునిచ్చారు మండల పరిధిలోని లక్ష్మీ మ్మనగరం ములకపాడు దుమ్ముగూడెం క్రాస్ రోడ్ వరకు రహదారి పూర్తిగా ధ్వంసమై ఇసుక లారీల ధాటికి దుమ్ము ధూళి పైకి లేచి అనేకమంది ఆసుపత్రి పాలవుతున్నారు తూరుబాకనుండి పర్ణశాల వరకు





రోడ్డు ప్రమాదం ( ఫైల్ ఫోటో)..

తక్షణమే రహదారి మరమ్మత్తులు చేపట్టాలని యువతఈ ధర్నాకు పిలుపునిచ్చింది నిత్యం వేలాదిమంది ఈ ప్రధాన రహదారిపై నరకయాతనను అనుభవిస్తుంటే పాలకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం బాధాకరమని ఈ ప్రాంత ప్రజలు వాపోతున్నారు ధర్నాను విజయవంతం చేసి పాలకులు అధికారుల దృష్టికి రహదారి సమస్యను తీసుకువెళ్లాలని ధర్నా విజయవంతం చేయాలని యువత పిలుపునిచ్చారు.



## న్యాయవాది హత్యకు బార్ నిరసన

**- కోర్టు విధులకు బహిష్కరణ**

**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :** అత్తాపూర్, చింతల్‌మెట్‌లోని తన



కార్యాలయంలో న్యాయవాది మహమ్మద్ ఖదీర్ పై జరిగిన అమానుష దాడి మరియు హత్యను నిరసిస్తూ భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం కోర్టు విధులను పూర్తిగా బహిష్కరించారు. అసోసియేషన్ పిలుపు మేరకు న్యాయవాదులందరూ విధులకు దూరంగా ఉండి తమ నిరసనను వ్యక్తం చేశారు. మహమ్మద్ ఖదీర్ మృతికి సంతాపం తెలుపుతూ సంతాప సభ నిర్వహించారు. అనంతరం కోర్టు ప్రాంగణం వద్ద న్యాయవాదులు అందరూ ఏకమై పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన చేపట్టారు. న్యాయవాదులకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం విఫలమవుతోందని ఈ సందర్భంగా నినదించారు. ఈ సందర్భంగా భద్రాచలం బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ పూసాల శ్రీనివాసాచారి మాట్లాడుతూ.. న్యాయం కోసం పోరాడే న్యాయవాది తన ఛాంబర్‌లోనే హత్యకు గురికావడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు అని,మహమ్మద్ ఖదీర్ హత్య యావత్ న్యాయవాద లోకాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిందని,ప్రభుత్వం తక్షణమే న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమల్లోకి తీసుకురావాలన్నారు . నిందితులను తక్షణమే అరెస్ట్ చేసి, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారించి కఠినంగా శిక్షించాలన్నారు. హత్యకు గురైన మహమ్మద్ ఖదీర్ కుటుంబానికి ప్రభుత్వం తగిన ఆర్థిక సహాయం అందించాలన్నారు .న్యాయవాదుల వృత్తిగత భద్రతకు ప్రభుత్వం పూర పూర్తిగా గ్యారెంటీ ఇవ్వాలన్నారు. నిందుతులకు శిక్ష పడేంత వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు న్యాయవాదులు రావి రామ్మోహన్, జయరాజు, పల్లపు మస్తాన్ బాబు, పడిసిరి శ్రీనివాస్, పామరాజు తిరుమలరావు, అవులూరి సత్యనారాయణ, కొలిచలం నవీన్ కుమార్, సాధన పల్లి సతీష్, సింగారం మల్లేష్, పి భాస్కరరావు, బండారు రమేష్ బాబు, రవితేజ, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న "యమధర్మరాజు" ఏకపాత్రాభినయం

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని దుమ్ముగూడెం మండలంలో నరసాపురం గ్రామంలో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు ఆదివారం రాత్రి దుమ్ముగూడెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సీతానగరం గ్రామానికి చెందిన ప్రముఖ కళాకారుడు కొమరం దామోదర్ రావు ప్రదర్శించిన యమధర్మరాజు ఏక పాత్రాభినయం భక్తులను ఆకర్షించింది ఏక పాత్రాభినయంలో తన హావ భావాలతో నటనతో భక్తులను మెప్పించిన దామోదర్ రావు ను ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు శివనాగస్వామి అభినందించారు ఈ సందర్భంగా





స్వామివారి సన్నిధిలో ఆయనను శాలువతో సన్మానించారు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించి భవిష్యత్తులో మరెన్నో కళారూపాలు ప్రదర్శించాలని ఆకాంక్షించారు.

## హైదరాబాదులో జరిగే పెన్షనర్ల ధర్నా జయప్రదం చేయండి

**భద్రాచలం క్రైమ్ ప్రభాత వార్త :** హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల ధర్నాకు మాత్రమేపోలీసు వారు పర్మిషన్లు ఇచ్చారని,కావున ప్రధానంగా పెండింగ్ లోఉన్న ఐదు డి ఆర్ లను, పి ఆర్ సి, మరియు ఫిట్మెంట్ తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అటు ఆదిలాబాద్ నుండి ఇటు భద్రాచలం వరకు అందరూ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులంతా పాల్గొనాలని రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు అత్యధిక సంఖ్యలో పాల్గొని ధర్నా చేయవలసిందిగా తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంధు వెంకటేశ్వరరావు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు చల్లగుల్ల నాగేశ్వరరావు, భద్రాచలం డివిజన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బందు వెంకటేశ్వరరావు, కెఎస్.ఎల్.వి.ప్రసాద్ ఒక ప్రకటనలో కోరారు. ఏప్రిల్ 1,2024 నుండి రిటైర్ అయిన పెన్షనర్ల పెన్షన్ బెనిఫిట్స్ వెంటనే ఇవ్వాలని కోరుతూ జరిగే ఈ ధర్నాకు అత్యధిక సంఖ్యలో పెన్షనర్లు పాల్గొని ధర్నాలు చేయాల్సిందిగా కోరారు.



## పంచాయతీరాజ్ చట్టంపై వార్డు సభ్యులకు అవగాహన

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**

ఇటీవల నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు పంచాయతీరాజ్ చట్టంపై అధికారులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు దుమ్ముగూడెం మండలంలోని పెద్ద నల్లబెల్లి రైతు వేదిక వద్ద పలు గ్రామ పంచాయతీలకు చెందిన వార్డు సభ్యులకు ఐదు రోజులపాటు పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన కల్పించనున్నారు మొదట విడతగా 12 గ్రామపంచాయతీలలో ఉన్న వార్డు సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు గ్రామపంచాయతీలో నిధుల సేకరణ గ్రామ సభలపై అవగాహన నిధులు విధులు తదితర అంశాలపై వార్డు సభ్యులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం ఎంపీడీవో వివేక్ రామ్ ఎం పి ఓ వీరారెడ్డి శిక్షకులు ఎం సాయి సత్యనారాయణ త్రిలోక్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



## వార్డు సభ్యుల విధులపై శిక్షణ

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**

ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికలలో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు , తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయాలని 2018 చట్టాల పై అవగాహన కలిగి ఉండాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఆదేశించడంతో సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదిక లో మొదటి విడత 8 గ్రామపంచాయతీల వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ కమిషనర్ విద్యాలత, జిల్లా పంచాయతీ అధికారి సుధీర్, డిప్యూటీ సీఈఓ చంద్రశేఖర్ లు హాజరయ్యారు. మొదటి విడత ఎనిమిది పంచాయతీలు రెండవ విడత పది పంచాయతీలకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఎంపీడీవో జమున రెడ్డి తెలిపారు.వార్డు సభ్యులకు 2018 చట్టం కు సంబంధించిన హ్యాండ్ బుక్ అందించారు. గ్రామాల్లో సర్పంచ్ పాలకవర్గం తీర్మానాలకు గ్రామాల్లో మౌలిక వసతుల ఏర్పాటుకు వార్డు సభ్యుల సహకారం పై అవగాహన కల్పించారు. ప్రజా ప్రతినిధిగా ఎన్నిక కాబడిన వార్డు సభ్యులు వారి విధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జమలారెడ్డి, ఎంపీ ఓ బాలయ్య, ఎనిమిది పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు ,సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ సీఎం చంద్రబాబుతో మంత్రి తుమ్మల భేటీ...

- ఆంధ్రాలో కలిసిన 5 గ్రామపంచాయతీలను తిరిగి తెలంగాణలో కలపాలి
- ఖమ్మంలో టీటీడీ దేవస్థానం నిర్మాణానికి సహకరించండి



**కొత్తగూడెం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, హ్యాండ్‌లూమ్స్ టెక్స్టైల్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి ఖమ్మం జిల్లాకు సంబంధిచిన సాగునీటి వసతులు, భక్తులు , ప్రజల సౌకర్యానికి సంబంధించిన పలు కీలక విజ్ఞప్తులు చేసారు. రాష్ట్ర పునర్విభనలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం మండలానికి ఆనుకుని ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అయిదు గ్రామపంచాయతీలను తెలంగాణలో విలీనం చేయాల్సిన అవసరం ఉందని మంత్రి వివరించారు. యేటపాక, కన్నాయిగూడెం, పిచ్చికలపాడు, పురుషోత్తపట్నం, గుండాల గ్రామపంచాయతీలు భౌగోళికంగా తెలంగాణ ప్రాంతాల మధ్యలో ఉండటం వల్ల ప్రజలు పరిపాలనా పరంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ గ్రామాలు గోదావరి నది, అటవీ ప్రాంతాల మధ్య ఉండటంతో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎంక్లేవ్‌లా మారిపోయాయని, జిల్లా కేంద్రాలకు చేరుకోవడానికి ప్రజలు దాదాపు 8 గంటలు ప్రయాణించాల్సి వస్తోందని మంత్రి పేర్కొన్నారు. అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులు, పన్నులు, పరిపాలనా అనుసంధానం లోపం, భద్రతా సమస్యలు వంటి అంశాలు స్థానిక గిరిజన ప్రజల జీవన విధానాన్ని ప్రభావితం చేస్తున్నాయని వివరించారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయానికి సంబంధించిన భూభాగాల్లో కొంత భాగం ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ పరిధిలో ఉండటం వల్ల దేవస్థానం పరిపాలనలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, భక్తులకు మెరుగైన సేవలు అందించాలంటే ఈ గ్రామాల విలీనం అవసరమని మంత్రి అభిప్రాయపడ్డారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి, పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా ఈ చర్య కీలకమని తెలిపారు.

అదే విధంగా, ఖమ్మం జిల్లాలోని పెద్దవాగు సాగునీటి ప్రాజెక్ట్ శాశ్వత మరమ్మత్తులు అత్యవసరంగా చేపట్టాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా మొత్తం 16,000 ఎకరాలకు సాగునీరు అందుతుండగా, అందులో సుమారు 13,640 ఎకరాలు (85.25 ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, 2,360 ఎకరాలు (14.75 ) తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాయి అని తెలిపారు. ప్రాజెక్ట్ శాశ్వత పునరుద్ధరణకు సుమారు రూ.92.20 కోట్ల వ్యయం అంచనా వేయబడిందని, రెండు రాష్ట్రాలకు లబ్ధి చేకూరుతున్న నేపథ్యంలో ఖర్చును 85:15 నిష్పత్తిలో భరించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరారు. రైతుల సాగు, జీవనాధారం ఈ ప్రాజెక్ట్‌పై ఆధారపడి ఉన్నందున తక్షణ ఆర్థిక సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ పరిధిలో గోదావరి వరద రక్షణ కరకట్టలోని 3వ స్లూయిస్ వద్ద గోడ దెబ్బతిన్న విషయం కూడా మంత్రి ప్రస్తావించారు. భద్రాచలం పట్టణాన్ని వరదల నుంచి రక్షి ంచేందుకు నిర్మించిన ఈ రక్షణ గోడలో జరిగిన ఈ నష్టం భవిష్యత్తులో భారీ ప్రమాదానికి దారితీయొచ్చని పేర్కొన్నారు. కరకట్టలోని ఆ భాగం విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ పరిధిలోకి వెళ్లడంతో నిర్వహణలో సమస్యలు ఏర్పడ్డాయని తెలిపారు.

ఈ విషయాన్ని ఇప్పటికే తెలంగాణ ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, ఇప్పటివరకు తగిన చర్యలు తీసుకోలేదని మంత్రి తెలిపారు. తక్షణ సాంకేతిక పరిశీలన చేసి తాత్కాలిక రక్షణ చర్యలు చేపట్టడంతో పాటు, రెండు రాష్ట్రాల సమన్వయంతో శాశ్వత పునరుద్ధరణ చర్యలు ప్రారంభించాలని కోరారు. ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఖమ్మం పట్టణంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి అవసరమైన భూమి గుర్తింపు పూర్తైందని, తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో పనులు ప్రారంభించేందుకు అనుమతి ఇవ్వాలని మంత్రి కోరారు. స్థానిక భక్తుల దీర్ఘకాలిక ఆశయాన్ని నెరవేర్చే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు. తిరుమలలో తెలంగాణ భక్తుల కోసం ప్రత్యేక యాత్రికుల భవనం నిర్మాణానికి సుమారు 5 ఎకరాల భూమి కేటాయించాలని మంత్రి ప్రతిపాదించారు. పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో వసతి కొరతను తగ్గించి భక్తులకు సౌకర్యవంతమైన దర్శన అనుభవం కల్పించేందుకు ఈ ప్రాజెక్ట్ ఉపయోగపడుతుందని తెలిపారు.

రెండు రాష్ట్రాల మధ్య పరస్పర సహకారం, సమన్వయం పెంపొందిస్తే సాగునీరు, గిరిజన ప్రాంతాల అభివృద్ధి, భక్తుల సౌకర్యాలు మరియు మౌలిక వసతుల విస్తరణలో వేగవంతమైన పురోగతి సాధ్యమవుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు పేర్కొన్నారు. సత్తుపల్లి కొవ్వూరు రైల్వే లైన్, పెనుబల్లి అమరావతి రైల్వే లైన్ నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ ప్రతిపాదనలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తక్షణ చర్యలు తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కలిసి కట్టుగా ముందుకు సాగుతాం

- కార్పోరేషన్ అభివృద్ధే ధ్యేయం
- నూతన పాలక వర్గానికి అభినందనలు
- ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు

**కొత్తగూడెం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:**



కార్పోరేషన్ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తామని, సిపిఐ, కాంగ్రెస్ పార్టీలు కలిసికట్టుగా ముందుకు సాగుతాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు తెలిపారు. కార్పోరేటర్ల ప్రమాణ స్వీకారం, మేయర్, డిప్యూటీ మేయర్ ఎకగ్రీవ ఎన్నిక అనంతరం ఆయన మాట్లాడారు. కొత్తగూడెం, పాల్వంచ, సుజాత నగర్లోని కొంత ప్రాంతం కలుపుకుని కార్పోరేషన్గా ఏర్పడిందని, ఆ కార్పోరేషన్కు ఈనెల 11న ఎన్నికలు జరగగా, 13న ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయని చెప్పారు. చిన్నచిన్న బేదాభిప్రాయాల కారణంగా సిపిఐ, కాంగ్రెస్ పార్టీలు విడివిడిగా స్నేహపూర్వక పోటీలో భాగంగా ఎన్నికల్లోకి వెళ్లినట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో సిపిఐ 22 డివిజన్ల వ్యాప్తంగా విజయం సాధిచడంతో పాటు సిపిఐ సంపూర్ణ మద్దతు తెలిపిన స్వతంత్ర కార్పోరేటర్తో కలిసి మొత్తం 23 సీట్లు సాధించామ న్నారు. సిపిఐకి చెందిన మూడ్ గణేష్ మేయర్, కాంగ్రెస్కు చెందిన సిరిపురపు లలిత కుమారి డిప్యుటీ మేయర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారన్నారు. నూతనంగా ఏర్పడిన కార్పోరేషన్ ఎంతో అభివృద్ధి చెందనుందని హైదరాబాద్ తర్వాత అంతటి విశిష్టత ఇక్కడ ఉందని తెలిపారు. పారిశ్రామిక అభివృద్ధి మరింతగా జరుగుతుందని, పెద్దపెద్ద కంపెనీలు ఇక్కడికి రావడం ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, ప్రజల ఆర్థిక స్థితిగతుల్లో గణనీయమైన మార్పులు చోటు చేసుకుంటాయని, త్వరలో విమానాశ్రయంతో పాటు, పెద్దపెద్ద పరిశ్రమలు రానున్నాయని చెప్పారు. రాగద్వేషాలకు, పార్టీలు, వ్యక్తులు, శక్తులకు అతీతంగా అభివృద్ధే ధ్యేయంగా అభివృద్ధికి పాటుపడతామని, సానుకూల దృక్పదంతో ముందుకు వచ్చిన కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలపడంతో పాటు ప్రమాణ స్వీకారం చేసిన పాలక మండలికి, మేయర్, డిప్యూటీ మేయర్లకు అభినందనలు తెలిపారు. సుపరిపాలన దిశగా ముందుకు సాగాలని, కార్పోరేషన్ అభివృద్ధే ధ్యేయంగా నిర్ణయాలు తీసుకుని చక్కటి పాలనను ప్రజలకు అందించాలని కూనంనేని సూచించారు.

## పోషణ అభియాన్ అద్భుత పథకం...

- రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఝాన్సీ లక్ష్మీబాయి
- అంగనవాడి అధికారులతో సమీక్ష సమావేశం



**కొత్తగూడెం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:**

స్థానిక సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నందుగల సమావేశ మందిరంలో మహిళా, శిశు, వయోవృద్ధులు, వికలాంగుల సంక్షేమ శాఖ జిల్లా సంక్షేమ అధికారిని జె. స్వర్ణలత లెనీనా ఆధ్వర్యంలో వరంగల్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఝాన్సీ లక్షీ ్మబాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రతిరోజు ఉదయం 9 గంటలకు ప్రతి ఒక్క అంగనవాడి కేంద్రం తెరవాలని, తెరిచిన వెంటనే టీచర్, హెల్పర్, లబ్ధిదారుల హాజరు కేంద్ర రాష్ట్ర స్థాయి అప్లికేషన్లు అయినటువంటి పోషణ ట్రాకర్ మరియు న్యూట్రిషన్ హెల్త్ ట్రాకింగ్ సిస్టంలో నమోదు చేయాలని తెలిపారు. వైద్యశాఖ సమన్వయంతో అతి తీవ్ర పోషణ లోపం, పోషణ లోపం, తక్కువ బరువుతో ఉన్న పిల్లలను ప్రత్యేకంగా పర్యవేక్షి ంచి వైద్యుల సూచనల మేరకు న్యూట్రిషన్ రీహబిటేషన్ సెంటర్కి పంపించి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలన్నారు. ప్రతినెల క్రమం తప్పకుండా అత్యాధునిక సాంకేతిక పరికారాలతో పిల్లల ఎత్తు, బరువులు చూసి సరైన సమయంలో సరైన పోషణ అందించాలని కోరారు. కిశోర బాలికల కోసం రాష్ట్రంలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు క్రింద "ఇందిరమ్మ అమృతం" పేరుతో 14 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల ఆడపిల్లలకు మిల్లెట్స్ తో కూడిన చిక్కిలు నెల నెల అందజేయడం జరుగుతుందని తద్వారా రక్తహీనత లోపం లేకుండా ఆరోగ్యవంతులుగా ఉండడమే మన లక్ష ్యం అన్నారు, నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి పౌష్టికాహార పంపిణీలో జాప్యం జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, ఎవరైనా గుత్తేదారులు పంపిణీ విషయంలో కానీ నాణ్యత విషయంలో గానీ అలసత్వం ప్రదర్శిస్తే బ్లాక్ లిస్టులో పెడతామన్నారు. ప్రతినెల షెడ్యూల్ ప్రకారం అంగనవాడి పర్యవేక్షకురాలు (సూపర్వైజర్) తమ సెక్టార్ యొక్క అంగన్వాడీ కేంద్రాల సందర్శించి రాష్ట్ర పోర్టల్ ఎం ఎం అంగనవాడిలో వివరాలను నింపాలని, పూర్వ ప్రాథమిక విద్య, పౌష్టికాహార విలువలపై టీచర్లకు అవగాహన కల్పిస్తూ, పోషణ అభియాన్ పథకంలో భాగంగా తల్లుల కమిటీ, గ్రామస్తులు, గ్రామ ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో సామూహిక వేడుకలు అయినటువంటి అక్షరాభ్యాసం, అన్నప్రాసన, శ్రీమంతాలు నిర్వహిస్తూ వారిలో మరింత అవగాహన కల్పించాలని తెలిపారు. రాష్ట్రంలోని ఎక్కడ లేని విధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ తనదైన శైలిలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని శాశ్వతంగా అంగన్వాడీ కేంద్రాలకు ఇచ్చే లబ్ధిదారులకు పౌష్టికాహారం అందించేందుకు గాను పెరటి తోట పెంపకాలు (న్యూట్రి గార్డెన్స్) నిర్మించారని దీనిని ఆదర్శంగా తీసుకొని వివిధ జిల్లాలో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని జే. స్వర్ణలత లెనీనా, జిల్లా సిడిపివోలు ప్రసన్న లక్షి ్మ, జయలక్షి ్మ, తార, అరుణ కుమారి, పద్మశ్రీ, చైతన్య, సలోమి, హేమ సత్య, జ్యోతి, జిల్లా పోషణ అభియాన్ కోఆర్డినేటర్ పొనుగోటి సంపత్, జిల్లా కార్యాలయ సిబ్బంది హసీనా, భార్గవి, డి. సి .పి .ఓ హరికుమారి, చైల్డ్ లైన్ సందీప్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆంధ్రప్రదేశ్ నుండి ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు కఠిన చర్యలు..

- రాష్ట్ర, జిల్లా సరిహద్దులో చెక్ పోస్టులు ఏర్పాటు...
- నిరంతరం పర్యవేక్ష..టెలీకాన్ఫిరెన్స్ లో పోలీసు అధికారులతో పోలీస్ కమిషనర్

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త :**

ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణకు ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వారి పట్ల అత్యంత కఠినంగా వ్యవహరించాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. టెలీకాన్ఫిరెన్స్ లో పోలీస్ అధికారులతో మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణకు అక్రమ ఇసుక రవాణాను అడ్డుకునేందుకు జిల్లా సరిహద్దు పోలీస్ స్టేషన్ల పోలీస్ అధికారులు కఠిన చర్యలు చేపట్టాలాని, సరిహద్దు ప్రాంతాల్లో ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో నిర్మూలించేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని, అక్రమంగా తరలిస్తున్న లారీలను సీజ్ చేయాలని ఆదేశించారు. రవాణాకు అవకాశం ఉన్న అన్ని మార్గాలలో చెక్ పోస్టుల ద్వారా ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలన్నారు. ఇసుక అక్రమంగా రవాణా చేసినా, నిల్వ ఉంచినా వెంటనే చట్ట ప్రకారం జరిమానాలు విధించడం, కేసులు నమోదు చేయడం, వాహనాలను జప్తు చేయాలన్నారు. అధికారులంతా ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. ఖమ్మం కమిషనరేట్ పరిధిలో ఏర్పాటు చేసిన సరిహద్దు చెక్ పోస్టులలో పోలీస్ సిబ్బంది మూడు షిఫ్టులలో 24 గంటలు పనిచేస్తాయని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు. స్థానిక వినియోగానికి, ఇందిరమ్మ ఇళ్లకు తప్పనిసరిగా తెలంగాణ లోని అధికారిక మైనింగ్ నిబంధనలు అనుసరించిన ఇసుకను ఉపయోగించాలని కాంట్రాక్టర్లకు, స్థానికులకు సూచించారు.

# డివిజన్ అభివృద్ధికి కృషి...

**- ప్రమాణ స్వీకారం చేసిన కార్పొరేటర్ కేకే**

కొత్తగూడెం ఫిబ్రవరి 16 ప్రభావతవార్త:



కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్ నుంచి తనకు ఓట్లు వేసి కార్పొరేటర్ గా గెలిపించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని తనపై నమ్మకంతో గెలిపించే ప్రతి ఒక్కరికి కార్పొరేటర్ కనుకుంట్ల శ్రీనివాస్ (కేకే) ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కొత్తగూడెం కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం ఆయన కార్పొరేటర్ గా ప్రమాణ స్వీకారం చేశారు. డివిజన్లో కులమత బేధాలు లేకుండా ప్రతి ఇంటిని తన సొంతిల్లు లాగా భావించి సేవ చేస్తానని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి పొంగులేటి సహకారంతో డివిజన్ అభివృద్ధికి అవసరమైన నిధులను తీసుకొస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# డివిజన్ ప్రజలకు రుణపడి ఉంటా...

**- ప్రమాణ స్వీకారం చేసిన కార్పొరేటర్ బిఎస్ రావు**

పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :



వైద్య పరంగా తాను అందిస్తున్న సేవలతో పాటు సామాజిక కార్యక్రమాల్లో మరింత ఉత్సాహంగా పనిచేస్తున్న తనపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన డివిజన్ ప్రజలకు తాను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని కొత్తగూడెం ఆరవ డివిజన్ కార్పొరేటర్ భూక్యా శ్రీనివాస్ రావు అన్నారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం ఆయన కార్పొరేటర్ గా పదవి ప్రమాణ స్వీకారం చేశారు. ఇది ప్రజల గెలుపు అని ప్రజాక్షేత్రంలో ప్రజలు ఇచ్చిన తీర్పును తాను గౌరవిస్తానని అన్నారు. తనపై మరింత బాధ్యత పెరిగిందని, తనపై నమ్మకం ఉంచి ఓట్లు వేసిన డివిజన్ ప్రజలకు రుణపడి ఉండి కార్పొరేషన్ లోనే ఆరవ డివిజన్ ను అభివృద్ధి పథంలో మరింత ముందుకు నడిపిస్తానని హామీ ఇచ్చారు.




# సికేర్ పోర్టల్ ద్వారా క్లైమ్ సెటిల్మెంట్

**- సమస్యలు ఉంటే తెలియజేయండి..**

**- ఏరియాలో మంత్లీ ప్రయాస్ మీటింగ్**

**- సీఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్ ఏం.కనకమ్మ**

రుద్రంపూర్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:




సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని మాజీ ఉద్యోగుల పెన్షన్, సీఎంపిఎఫ్ సమస్యల పరిష్కారం కోసం కొత్తగూడెం ఏరియా ఇంచార్జ్ జిఎం అధ్యక్షతన సీఎంపిఎఫ్ వారి ఆధ్వర్యంలో జనరల్ మేనేజర్ కార్యాలయం నందు మంత్లీ ప్రయాస్ మీటింగ్ సమావేశం నిర్వహించారు. ముందుగా కొత్తగూడెం ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ జి.వి. కోటి రెడ్డి, రీజినల్ కమిషనర్ సీఎంపిఎఫ్ ఏం.కనకమ్మ, కే. వంశీధర్ లకు పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు. తదనంతరం కొత్తగూడెం ఏరియాలోని మాజీ ఉద్యోగుల పెన్షన్, సీఎంపిఎఫ్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ సీఎంపిఎఫ్ గారు మాట్లాడుతూ పెన్షన్ తీసుకుంటున్న మాజీ ఉద్యోగులు వారి బ్యాంక్ అకౌంట్ ను ఫార్మర్ సర్వేయర్ గా మార్చుకొని, వారి నామిని మాజీ ఉద్యోగి భార్య ఆధార్ కార్డు ను సీఎంపిఎఫ్ ఆఫీస్ లో సమర్పించి మాజీ ఉద్యోగి మరణాంతరం విడో పెన్షన్ కు ఎలాంటి జాప్యం జరగకుండా పెన్షన్ పొందుటకు అవకాశం ఉంటుందని తెలియజేశారు. అలాగే కొత్తగూడెం ఏరియాలో పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు మరియు సీఎంపిఎఫ్ క్లెయిమ్ సెటిల్మెంట్ చేసే సంబంధిత సిబ్బందితో ప్రాయాస్ అనే కార్యక్రమం పై మీటింగ్ నిర్వహించి సికేర్ పోర్టల్ ద్వారా క్లైమ్ సెటిల్మెంట్ కు సంబంధించి వివిధ విషయాలను క్షుణ్ణంగా చర్చించి సీఎంపిఎఫ్ క్లెయిమ్స్ సెటిల్మెంట్ కొరకు సికేర్ పోర్టల్ లో సంబంధిత సింగరేణి సిబ్బంది అప్లోడ్ చేస్తున్నప్పుడు ఉత్పన్నమవుతున్న సమస్యలను ఈ కార్యక్రమంలో నివృత్తి చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీఎంపిఎఫ్ కమిషనర్స్ మాట్లాడుతూ ప్రాయాస్ మీటింగ్ రెగ్యులర్ గా సింగరేణి పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు మరియు సీఎంపిఎఫ్ సెటిల్మెంట్ చేసే సిబ్బందితో క్లెయిమ్స్ సెటిల్మెంట్ లను త్వరితగతిన పూర్తిచేయడం కొరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు అలాగే సీఎంపిఎఫ్ క్లెయిమ్ త్వరితగతిన సీకేర్ పోర్టల్ ద్వారా జీరో పెండెన్సీ తో సిఎంపిఎఫ్ క్లెయిమ్స్ ను సెటిల్మెంట్ చేస్తున్న కొత్తగూడెం ఏరియా మేనేజ్మెంట్ ను అభినందించారు. సీకేర్ పోర్టల్ ద్వారా ఈ యొక్క కార్యక్రమానికి హాజరైన మాజీ ఉద్యోగుల అప్లికేషన్లను తీసుకొని త్వరితగతిన పరిష్కరిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిఎం జి. వి కోటి రెడ్డి తో పాటు సీఎంపిఎఫ్ కమిషనర్స్ కే. వంశీధర్, ఎం.కనకమ్మ, అసిస్టెంట్ కమిషనర్ పి. చిరంజీవి, కొత్తగూడెం ఏరియా ఎఐటియుసి వైస్ ప్రెసిడెంట్ కే. రాములు, ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఎజిఎం (సివిల్) సిహెచ్ రామకృష్ణ, ఎజిఎం( ఫైనాన్స్) ఈ.భీబస్తా, ఎజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, ఏరియా రక్షణాధికారి వెంకటేశ్వరరావు, సీనియర్ పిఓ ఎం. మురళి, ఆర్.సి.హెచ్.పి ఇంచార్జ్ అజ్మీరా శ్రీనివాస్, కొత్తగూడెం ఏరియాలోని మైన్స్ అండ్ డిపార్ట్మెంట్ లోని సంబంధిత పెన్షన్ సెటిల్మెంట్ సిబ్బంది, మాజీ ఉద్యోగులు పాల్గొన్నారు.




# అంతఃకరణ శుద్ధితో పనిచేస్తా

**- ప్రమాణస్వీకారం చేసిన కార్పొరేటర్ కూరపాటి**

కొత్తగూడెం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:



అభివృద్ధికి మారుపేరుగా నిలిచిన కూరపాటి కుటుంబం పై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని కాపాడుకుంటూ అంతఃకరణ శుద్ధితో నిస్వార్థ సేవలు అందిస్తానని కొత్తగూడెం 14 వ డివిజన్ కార్పొరేటర్ కూరపాటి సుధాకర్ రాజు అన్నారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం ఆయన కార్పొరేటర్ గా ప్రమాణ స్వీకారం చేశారు. 14వ అభివృద్ధి పథంలో మరింత ముందుకు నడిపిస్తారని గతంలో తన భార్య కౌన్సిలర్ గా ఉన్న సమయంలో చేసిన అభివృద్ధి పనులను చూసి ప్రజలు తమను ఆదరించారని, వారు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా మరింత బాధ్యతగా పనిచేస్తానని అన్నారు మీ అందరి కోసం ఒక సైనికుడులా పనిచేస్తానని, ఎమ్మెల్యే అడుగుజాడల్లో నడిచి డివిజన్ మరింత అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు.

# నిస్వార్థ సేవను అందిస్తాను...

**- ప్రమాణస్వీకారం చేసిన కార్పొరేటర్ ఆకాంక్ష**

కొత్తగూడెం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :



ఎంతో నమ్మకంతో తన కుటుంబం పై తన తండ్రి పై ఉన్న అభిమానంతో తనను ఓట్లు వేసి ఆశీర్వదించిన డివిజన్ ప్రజలందరికీ రుణపడి ఉంటారని నిస్వార్థ సేవను అందిస్తానని 11వ డివిజన్ కార్పొరేటర్ ఆకాంక్ష పడాల అన్నారు. సోమవారం కొత్తగూడెం కార్పొరేషన్ కార్యాలయంలో ఆమె కార్పొరేటర్ గా పదవి ప్రమాణ స్వీకారం చేశారు. ఎమ్మెల్యే కూనమనేని ఆశీస్సులతో, తన తండ్రి పడాల భవాని రాజకీయ అనుభవంతో డివిజన్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా పని చేస్తానని, సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని , ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటారని చెప్పారు.

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలి...


**- బిఆర్ఎస్ కార్పొరేటర్లకు ఎంపీ రవిచంద్ర పిలుపు**

**- మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికను బహిష్కరించిన బిఆర్ఎస్**

కొత్తగూడెం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:



బీఆర్ఎస్ కార్పొరేటర్లు కొత్తగూడెం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలని.. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ మీద అభిమానంతో.. మీపై విశ్వాసంతో.. ఓట్లు వేసి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా.. ప్రజా విశ్వాసాన్ని చూరాగొనాలని సూచించారు. మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావులతో కలిసి ఎంపీ రవిచంద్ర.. కొత్తగూడెం కార్పొరేషన్ లో కొత్తగా ఎన్నికైన బీఆర్ఎస్ కార్పొరేటర్లతో స్థానిక తెలంగాణ భవన్ లో సమావేశమయ్యారు. మున్సిపల్ కార్యాలయంలో కొత్తగా ఎన్నికైన



కార్పొరేటర్లతో జరిగే ప్రమాణ స్వీకార కార్యక్రమానికి బిఆర్ఎస్ పక్షాన ఎన్నికైన కార్పొరేటర్లు దూరంగా ఉన్నారు. తదనంతరం జరిగిన మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికల కార్యక్రమాన్ని కూడా పార్టీ నిర్ణయం మేరకు కార్పొరేటర్లు బహిష్కరించారు. తొలుత బిఆర్ఎస్ కార్పొరేటర్లు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కార్పొరేటర్లతో ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ.. కార్పొరేషన్ లో అధికార పక్షం చేసే తప్పులను, గుర్తించి.. ఎప్పటికప్పుడు వాటిని ఎండగడుతూ నిలదీయాలని పిలుపు నిచ్చారు. అవసరమైతే ప్రజల పక్షాన పోరాటాలు చేయాలని సూచించారు.



# మధిర మున్సిపల్ చైర్ పర్సన్‌గా సామినేని సుజాత

- వైస్ చైర్మన్‌గా కోనా ధనికుమార్ ఏకగ్రీవంగా ఎన్నిక..
- ఎక్స్ అఫిషియోగా హాజరైన డిప్యూటీ సీఎం
- మధిర అభివృద్ధికి కృషిచేసి ప్రజల రుణం తీర్చుకుంటాం

మధిర ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:





మధిర మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా సామినేని సుజాతను, వైస్ చైర్మన్గా కోన ధని కుమార్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. సోమవారం మున్సిపల్ ఎన్నికల కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా నిర్వహించిన సభ్యుల ప్రమాణ స్వీకారం, ఎన్నిక ప్రక్రియకు స్థానిక శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఎక్స్ అఫీషియో సభ్యులుగా హాజరయ్యారు. ఈ ప్రక్రియకు ప్రత్యేక అధికారిగా నియమితులైన కె నవీన్ బాబు మున్సిపల్ కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ తొలుత సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికలకు సంబంధించి తొలుత చైర్ పర్సన్ అభ్యర్థిగా యన్నం కోటేశ్వరరావు ప్రతిపాదన చేయగా, వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు బలపరిచారు. అలాగే వైస్ చైర్మన్ ఎంపికకు సంబంధించి శ్రీపాళ శెట్టి వెంకట్రావు ప్రతిపాదించగా బాణావత్ రమణా నాయక్ బలపరిచారు. సభ్యులందరూ వీరి అభ్యర్థిత్వానికి మద్దతుగా నిలవడంతో ఎన్నిక ఏకగ్రీవం అయినట్లు అధికారులు ప్రకటించారు. ఎన్నికైన నూతన పాలకవర్గాన్ని తొలుత మున్సిపల్ అధికారులు సిబ్బంది అభినందించగా, తర్వాత డిప్యూటీ సీఎం నూతన పాలకవర్గాన్ని అభినందించారు.

**- అభివృద్ధి సంక్షేమం ప్రజలనమ్మకంపై ప్రత్యేక దృష్టితో పాలన**

మధిర మున్సిపాలిటీ అభివృద్ధికి సంబంధించి హామీలు వాగ్దానాలను తూచా తప్పకుండా అమలు చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అభివృద్ధి సంక్షేమం నమ్మకంతో కూడిన పారదర్శకమైన పాలనను అందిస్తామన్నారు. పట్టణ బంగారు భవిష్యత్తు కోసం అత్యంత నివాసయోగ్యమైన పట్టణంగా పర్యావరణ హితంగా తీర్చిదిద్దేందుకు చైర్మన్ వైస్ చైర్మన్ పాలకవర్గం పనిచేస్తారని తెలిపారు. అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా రాజకీయాలకు అతీతంగా పట్టణాన్ని రోల్ మోడల్ గా నిర్మించేందుకు డెవలప్మెంట్ కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతినెల అభివృద్ధి సంక్షేమాలపై సమీక్ష నిర్వహించి బాధ్యతాయుతమైన పారదర్శకమైన పాలన అందిస్తామన్నారు.




# గౌడ సంఘవభివృద్ధికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి ధర్మ బిక్షం..

- గీత పరివార్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీరాములు..

చింతకాని ప్రభాతవార్త ఫిబ్రవరి 16:



గౌడ కుల అభివృద్ధికి కృషిచేసిన మహోన్నత వ్యక్తి బొమ్మగాని ధర్మ బిక్షమని గీత పని వారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దూసరి శ్రీరాములు అని తెలిపారు. ఆదివారం నేరడ ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన జయంతి వేడుకలలో మాట్లాడుతూ బ్రతికినంత కాలం బిసి కులంలో పుట్టిన గౌడన్నల కోసం ఎంతో కష్టపడి పోరాటం నిర్వహించిన వ్యక్తి ఆయన పోరాటాల వల్లనే గౌడ కులంలో పుట్టిన ప్రతి ఒక్కరికి గీత పనివారి సంఘం ఆధ్వర్యంలో ఎంతో మంది నిరుపేద గౌడనలకు పింఛన్లు మంజూరు చేయించిన ఘనత బొమ్మగాని ధర్మదీక్షానికే దక్కుతుందన్నారు. ఆయన జన్మదిన వేడుకలు నిర్వహించుకోవడం సంతోషం కరమైన విషయం అన్నారు కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు గ్రామ సర్పంచ్ దూసరి నేతాజీ, సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు గ్రామ ఉపసర్పంచ్ కోటా బాలేష్ చెవుల తిరుపతిరావు మట్ట రవి మట్ట వెంకట్రావు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# స్నేహం సజీవం.. ఆపదలో అండగా 2002 బ్యాచ్

- మృతి చెందిన స్నేహితుల పిల్లల చదువులకు రూ.40 వేల సహాయం
- భవిష్యత్తులోనూ తోడుంటామన్న స్నేహితులు

**ముదిగొండ ప్రభాతవార్త:** స్నేహితుడు లేకపోయినా అతని కుటుంబానికి





తామున్నామనే భావనతో ముందుకు వచ్చిన జడ్పీహెచ్ఎస్ బాణాపురం 2002 సంవత్సరపు పూర్వ విద్యార్థులు నిజమైన స్నేహానికి నిదర్శనంగా నిలిచారు. తమతో కలిసి చదువుకున్న ముదుసు సుధాకర్ మరియు కత్తం నాగరాజు అనారోగ్య కారణాలతో మృతిచెందడంతో, వారి కుటుంబాలను ఆదుకోవాలని స్నేహితులు నిర్ణయించారు. ఈ క్రమంలో స్నేహితులందరూ కలిసి మృతుల పిల్లల చదువుల కోసం మొత్తం రూ.40 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సుధాకర్ కూతురి విద్యాభ్యాసానికి రూ.20,000 అందజేయగా, నాగరాజు కూతురి చదువుల కోసం రూ.20,000 అందించారు. పిల్లల చదువులు మధ్యలో ఆగిపోకుండా కొనసాగాలన్న లక్ష్యంతో ఈ సహాయాన్ని అందించినట్లు తెలిపారు. సుధాకర్‌కు ఒక కూతురు ఉండగా, నాగరాజుకు ఒక కొడుకు, ఒక కూతురు ఉన్నారు. తండ్రి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు తండ్రి స్నేహితులు దేవుడిలా ముందుకొచ్చి "మేమున్నాం" అంటూ భరోసా ఇవ్వడంతో చిన్నారులు భావోద్వేగానికి గురయ్యారు. "మీరు తండ్రి లేదని భయపడకండి, మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలి. ఎలాంటి అవసరం వచ్చినా మేము అండగా ఉంటాం" అంటూ స్నేహితులు హామీ ఇచ్చారు. భవిష్యత్తులో కూడా పిల్లల విద్యాభివిష్యత్తుకు పూర్తి సహకారం అందిస్తామని 2002 బ్యాచ్ స్నేహితులు స్పష్టం చేశారు. వారి ఈ సహాయాన్ని ఆదర్శంగా తీసుకుని ఇతర స్నేహితులు, దాతలు కూడా ఇలాంటి కుటుంబాలకు అండగా నిలవాలని స్థానికులు కోరుతున్నారు. కుటుంబ సభ్యులు స్నేహితులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదుసు రామకృష్ణ, చట్టు కిషోర్, షేక్ ఫిరోజ్, వి. బాలకృష్ణ, ముదుసు నరేష్, డి. వెంకటేశ్వర్లు, సోమాజి, మేడి కర్ణ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెంలో న్యాయవాదుల విధుల బహిష్కరణ..

కొత్తగూడెం లీగల్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:



హైదరాబాద్ లో అత్తపూర్ న్యాయవాది మహమ్మద్ ఖదీర్ దారుణ హత్యకు నిరసనగా ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్స్ ఫర్ తెలంగాణ ఇచ్చిన పిలుపులో భాగంగా కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జనపరెడ్డి గోపి కృష్ణ అధ్యక్షతన కొత్తగూడెం బార్ అసోసియేషన్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి న్యాయవాది మహమ్మద్ ఖదీర్ దారుణ హత్య కు నిరసనగా కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ రోజు విధులు బహిష్కరణ చేశారు. అనంతరం ఉపాధ్యక్షుడు జనపరెడ్డి గోపి కృష్ణ అధ్యక్షతన కోర్టు గేట్ బయట ప్లకార్డ్ లతో నిరసన కార్యక్రమం చేపట్టారు. న్యాయవాదుల రక్షణ చట్టం వెంటనే అమలు చేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే న్యాయవాదుల రక్షణ కు అవసరం అయిన అన్ని చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలను గోపి కృష్ణ డిమాండ్ చేశారు. న్యాయవాదులకు సంరక్షణ చట్టం వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్స్ ఫర్ తెలంగాణ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లను జనపరెడ్డి గోపి కృష్ణ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు హన్మంతరావు, చిరంజీవి రావు, పి. నాగేశ్వరరావు, కే.పుల్లయ్య, మన్మోహన్, యెర్రాపాటి కృష్ణ, శ్రీధర్, మహమ్మద్ సాదిక్ పాషా, మారపాక రమేష్, మహేష్, చిన్ని కృష్ణ, విజయ్, రమేష్, ఎర్ర శ్రీను, మధన్ మోహన్, కేపి, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు మున్సిపల్ పీఠంపై వీడిన ఉత్కంఠ?

- విధేయతకే అగ్రతాంబూలమా?
- చైర్‌పర్సన్‌గా దొడ్డా కిరణ్ మిత్ర ఖరారు?
- మంత్రి పొంగులేటి ఆశీస్సులు ఆమెకే..
- మరికొద్ది గంటల్లో అధికారిక ప్రకటన?



ఇల్లందు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:గత కొద్దిరోజులుగా ఇల్లందు రాజకీయాల్లో నెలకొన్న ఉత్కంఠకు తెరపడనుంది. ఇల్లందు మున్సిపాలిటీ చైర్‌పర్సన్ పీఠాన్ని అధిష్టించే అదృష్టం ఎవరిని వరిస్తుందనే సస్పెన్స్‌కు తెరదించుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన మార్క్ నిర్ణయాన్ని తీసుకున్నట్లు సమాచారం. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డా డానియల్ సతీమణి 2వ వార్డు కౌన్సిలర్ దొడ్డా కిరణ్ మిత్ర పేరును చైర్‌పర్సన్ అభ్యర్థిగా ఫైనల్ చేసినట్లు విశ్వసనీయ సమాచారం.

**- నమ్మకానికి దక్కిన గౌరవం**

రాజకీయాల్లో పదవుల కంటే 'విధేయత'కే ప్రాధాన్యత ఉంటుందని ఈ నిర్ణయం మరోసారి నిరూపించింది. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వైఎస్సార్ సీపీలో ఉన్న కాలం నుండి నేటి వరకు దొడ్డా డానియల్ ఆయన వెంటే ఉంటూ నమ్మకమైన అనుచరుడిగా కొనసాగారు. ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా మంత్రి వెన్నంటే నిలిచిన డానియల్ పట్ల ఉన్న నమ్మకంతోనే ఆయన సతీమణికి ఈ కీలక బాధ్యతలు అప్పగించాలని మంత్రి నిర్ణయించినట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

**- నేపథ్యం ఇదీ..**

బలం: భర్త డానియల్ సుదీర్ఘ రాజకీయ అనుభవం, మంత్రి పొంగులేటితో ఉన్న సన్నిహిత సంబంధాలు. నియోజకవర్గంలో పట్టున్న నేతగా పేరున్న డానియల్ కుటుంబానికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా క్యాడర్‌లో కొత్త ఉత్సాహం నింపడం. "రాజకీయాల్లో పదవి ఎప్పుడూ నమ్మకాన్ని వరిస్తుంది. ఇల్లందులో దొడ్డా కుటుంబానికి దక్కిన ఈ అవకాశం మంత్రి పొంగులేటి మార్క్ రాజకీయంలో ఒక భాగమేనని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మరికొద్ది గంటల్లో ఈ ఉత్కంఠకు అధికారికంగా తెరపడనుంది. పట్టణ ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు ఈ ప్రకటన కోసం వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారనేది వాస్తవం.

# వీడిన ఉత్కంఠత...

- మేయర్‌గా మూడ్ గణేష్ ప్రమాణస్వీకారం
- డిప్యూటీ మేయర్‌గా సిరిపురపు లలిత కుమారి
- అటహాసంగా కొలువు దీరిన కొత్త పాలకవర్గం
- మేయర్ ఎన్నికల బహిష్కరించిన టిఆర్ఎస్ కార్పొరేటర్లు
- చెరో రెండున్నరేళ్ళ పాటు పాలన..
- ఒప్పందం ప్రమాణ స్వీకారం చేసిన కార్పొరేటర్లు

కొత్తగూడెం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:

నూతనంగా ఏర్పడిన కొత్తగూడెం కార్పొరేషన్ తొలి పాలకవర్గ సోమవారం అటహాసంగా కొలువు తీరింది. ఈనెల 11వ తేదీన కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహించగా 13వ తేదీన ఓట్ల లెక్కింపు నిర్వహించారు. మొత్తం 60 డివిజన్లకు గాను 60 మంది కార్పొరేటర్లు ఎన్నికవగా వారిలో 22 మంది సిపిఐ నుండి 22 మంది కాంగ్రెస్ నుండి ఎనిమిది మంది టిఆర్ఎస్ నుండి ఐదుగురు స్వతంత్రులు సిపిఎం బిజెపిలు ఒక కార్పొరేట్ స్థానాన్ని దక్కించుకున్నాయి. అయితే ఏ పార్టీకి ఎక్కువ స్థానం మెజార్టీ స్థానాలు రాకపోవడంతో కార్పొరేషన్ మేయర్ ఎవరన్న విషయం ఇన్ని రోజులు సస్పెన్స్ కా మారింది. శాసనసభ ఎన్నికల్లో సిపిఐ కాంగ్రెస్ పార్టీలో పొత్తులో పనిచేయగా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒత్తులు పొసగా ఎవరికి వారు ఒంటరిగా బరిలో ఉన్నారు. అదే విధంగా కార్పొరేషన్ ఎన్నికల్లో సైతం ఒంటరిగా పరిధిలో ఉండి పోటీ పడగా రెండు పార్టీలకు సమానంగా 22 డివిజన్లో దక్కాయి. దీంతో సిపిఐ కి టిఆర్ఎస్ పార్టీ మద్దతు ఇస్తారని ప్రకటించడంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సిపిఐ కి మేయర్ చేస్తానని కాంగ్రెస్కు డిప్యూటీ ఇస్తానని ఇచ్చే ఒప్పందం చేసుకున్నారు. దీంతో సోమవారం కొత్తగూడెం నగరపాలక సంస్థ కార్యాలయంలో తొలి పాలకవర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని నిర్వహించారు.

## న- ప్రమాణ స్వీకారం చేసిన కార్పొరేటర్లు

కార్పొరేషన్ పరిధిలోని 60 మంది కార్పొరేటర్లు సమావేశానికి హాజరు కావాల్సి ఉండగా టిఆర్ఎస్ పార్టీ నుంచి ఎన్నికైన ఎనిమిది మంది కార్పొరేటర్లు ఈ సమావేశాన్ని బహిష్కరించడంతో 52 మంది కార్పొరేటర్లు హాజరయ్యారు. వీరిలో సిపిఐ పార్టీ తరఫున మేయర్గా మూడు గణేష్ ను ప్రతిపాదించగా డిప్యూటీ మేయర్గా కాంగ్రెస్ పార్టీ నుంచి సిరిపురపు లలిత కుమారిని ప్రతిపాదించారు. పాలకవర్గంలోని మిగిలిన కార్పొరేటర్లందరూ ఈ ఎన్నికను ఏకగ్రీవం చేశారు. దీంతో కొత్తగూడెం మేయర్ గా మూడ్ గణేష్, డిప్యూటీ మేయర్ గా సిరిపురపు లలిత కుమారులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమినేని సాంబశివరావు ఎంపీ గ్రామసహాయం రఘురామిరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సమక్షంలో నూతనంగా ఎన్నికైన మేయర్ డిప్యూటీ మేయర్ తో పాటు కార్పొరేటర్లు ప్రమాణస్వీకారం చేశారు.



ప్రమాణ స్వీకారం చేస్తున్న మేయర్ గణేష్



ప్రమాణ స్వీకారం చేస్తున్న డిప్యూటీ మేయర్ లలిత కుమారి

## - అటహాసంగా కొలువు దీరిన కొత్త పాలకవర్గం

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం సర్వసభ్య సమావేశం నిర్వహించబడింది. మున్సిపల్ సాధారణ ఎన్నికల అనంతరం నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్ల ప్రమాణ స్వీకారం మరియు మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికల కార్యక్రమం నియమావళి ప్రకారం నిర్వహించబడింది. సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ అధ్యక్షత వహించి,ఎన్నికైన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. మొత్తం 60 డివిజన్లకు గాను ఎన్నికైన కార్పొరేటర్లు ప్రమాణ స్వీకారం చేశారు. సీపీఐ పార్టీకి చెందిన 22 మంది, కాంగ్రెస్ పార్టీకి చెందిన 22 మంది, బీజేపీకి చెందిన 1 మంది, సీపీఎం పార్టీకి చెందిన 1 మంది, స్వతంత్రంగా గెలుపొందిన 6 మంది సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన 8 మంది కార్పొరేటర్లు గైర్హాజరయ్యారు. అనంతరం మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికల ప్రక్రియ నిర్వహించబడింది. 20వ డివిజన్‌కు చెందిన సీపీఐ కార్పొరేటర్ మూడ్ గణేష్ మేయర్‌గా, 8వ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ కార్పొరేటర్ సిరిపురపు లలితా కుమారి డిప్యూటీ మేయర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎక్స్ అఫీషియో సభ్యులుగా సమావేశానికి హాజరైన స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి తమ ఓటు హక్కును వినియోగించారు.

## - చెరో రెండున్నరేళ్ళ పాటు పాలన..

ఒప్పందం అభ్యర్థుల నామినేషన్ల నాటి నుండి ఎన్నికల ఫలితాలు వెలువడి, పదవులు చేపట్టేంత వరకు తీవ్ర ఉత్కంఠ వాతావరణం కార్పోరేషన్ వ్యాప్తంగా నెలకొంది. ప్రధానంగా సిపిఐ, కాంగ్రెస్ పార్టీలకు సీట్లు సమానంగా రాగా మేయర్ పీఠం ఎవరిని వరిస్తుందో అనే టెన్షన్ నెలకొంది. కాగా సిపిఐ, కాంగ్రెస్ల అగ్రనాయకత్వం చర్చోపచర్చల అనంతరం ఐదేళ్ల పాలనను చెరో రెండున్నరేళ్ల పాటు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. ఒప్పందంలో భాగంగా తొలి రెండున్నరేళ్లు సిపిఐ కు చెందిన మూడ్ గణేష్ మేయర్, కాంగ్రెస్కు చెందిన సిరిపురపు లలిత కుమారి డిప్యూటీ మేయర్ గా పదువులు చేపట్టారు. మరో రెండున్నరేళ్లు మేయర్గా కాంగ్రెస్, డిప్యూటీ మేయర్ పదవిని సిపిఐ చేపట్టనుంది. దీంతో కొత్తగూడెం తొలి కార్పోరేషన్ పాలక మండలి కొలువుతీరింది. ఇదిలా ఉండగా బిఆర్ఎస్ నుండి గెలిచిన ఎనిమిది మంది కార్పోరేటర్లు గైర్హాజరయ్యారు. కాగా వీరు మరోరోజు ప్రమాణ స్వీకారం చేయనున్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తాం

- ఎమ్మెల్యే కూనంనేని సహకారంతో అభివృద్ధి ఉరకలు వేయిస్తాం
- ఘనవిజయాన్ని అందించిన ప్రజలకు ధన్యవాదాలు

– సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:



కొత్తగూడెం కార్పొరేషన్ కు తొలిసారి జరిగిన ఎన్నికల్లో సిపిఐకి ఘనవిజయాన్ని అందించిన ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా మేయర్, కార్పొరేటర్ల పనితీరు ఉంటుందని, అందుకు అనుగుణంగా కమ్యూనిస్టు పార్టీ తనవంతు పాత్ర పోషిస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా స్పష్టం చేశారు. సోమవారం జరిగిన కార్పొరేటర్ల ప్రమాణ స్వీకారం, మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక అనంతరం అయన మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే కూనంనేని కృషి, ప్రేత్యేక శ్రద్ధతో కార్పొరేషన్‌ఖిను సాధించుకున్నామని, కేంద్రం నుంచి, రాష్ట్రము నుంచి అత్యధిక నిధులు రాబట్టి కార్పొరేషన్‌ఖిను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి జరుగుతుందని, గెలుపు, ఓటమిల అంశాన్ని ఎన్నికలవరకే పరిమితం చేసి, పార్టీలకతీతంగా అభివృద్ధి నిధుల మంజూరుకు కృషి చేస్తామన్నారు. కూనంనేని సహకారంతో కార్పొరేషన్ అభివృద్ధిని ఉరకలు వేయిస్తామని తెలిపారు. కార్పొరేషన్ మేయర్ భాధ్యతను కమ్యూనిస్టు పార్టీ అభ్యర్ధి చేపట్టడం గర్వించదగ్గ విషయమని, మరింత బాధ్యతతో పని చేస్తామన్నారు. కార్పొరేషన్ పరిధిలో 23 కార్పొరేటర్ స్తనాలు అందించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. మేయరుగా బాధ్యతలు చేపట్టిన మూడ్ గణేష్, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారికి, బాధ్యతలు చేపట్టిన కార్పొరేటర్లకు అయన శుభాకాంక్షలు తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థుల విజయంకోసం శ్రమించిన పార్టీ, ప్రజాసంఘాలు, అభిమానులకు అయన అభినందనలు తెలిపారు.

# కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ఏకగ్రీవ ఎన్నిక

- మేయర్‌గా గణేష్, డిప్యూటీ మేయర్‌గా లలితా కుమారి
- వెబ్‌కాస్టింగ్ ద్వారా ఎన్నికను పర్యవేక్షించిన కలెక్టర్...

కొత్తగూడెం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం సర్వసభ్య సమావేశం నిర్వహించబడింది. మున్సిపల్ సాధారణ ఎన్నికల అనంతరం నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్ల ప్రమాణ స్వీకారం, మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికల కార్యక్రమం నియమావళి ప్రకారం నిర్వహించబడింది. సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ అధ్యక్షత వహించి,ఎన్నికైన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. మొత్తం 60 డివిజన్లకు గాను ఎన్నికైన కార్పొరేటర్లు ప్రమాణ స్వీకారం చేశారు. సీపీఐ పార్టీకి చెందిన 22 మంది, కాంగ్రెస్ పార్టీకి చెందిన 22 మంది, బీజేపీకి చెందిన 1 మంది, సీపీఎం పార్టీకి చెందిన 1 మంది, స్వతంత్రంగా గెలుపొందిన 6 మంది సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన 8 మంది కార్పొరేటర్లు గైర్హాజరయ్యారు. అనంతరం మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికల ప్రక్రియ నిర్వహించబడింది. 20వ డివిజన్‌కు చెందిన సీపీఐ కార్పొరేటర్ మూడ్ గణేష్ మేయర్‌గా, 8వ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ కార్పొరేటర్ సిరిపురపు లలితా కుమారి డిప్యూటీ మేయర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎక్స్ అఫీషియో సభ్యులుగా సమావేశానికి హాజరైన స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి తమ ఓటు హక్కును వినియోగించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మేయర్ మూడ్ గణేష్ మాట్లాడుతూ... కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లలో సమాన అభివృద్ధి సాధించేందుకు కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. పట్టణంలోని మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారిశుద్ధం, తాగునీటి సరఫరా, రహదారుల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని అన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా పారదర్శక, బాధ్యతాయుత పాలన అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఎక్స్ అఫీషియో సభ్యులు నూతనంగా ఎన్నికైన మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, కార్పొరేషన్ అభివృద్ధి కోసం సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు అమోయ్ కుమార్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన ఐడీఓసి కార్యాలయం నుండి వెబ్‌కాస్టింగ్ ద్వారా ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షి ంచారు. ఎన్నికలు శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించబడినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# జేఈఈ మెయిన్స్ ఫలితాలలో కృష్ణవేణి ప్రభంజనం

**ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:**
జేఈఈ మెయిన్స్ సెషన్1 ఫలితాలలో కృష్ణవేణి కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారుఎ. శశిర్ సాయి 99.91, ఇ హర్షిత్ 99.79. లక్షి ్మ 99.72, మోక్షి త సాయి 99.68 చరణ్ తేజ్ 99.11, వెంకటేశ్వర్లు99.01వంటి ఉత్తమ పర్సంటైల్ సాధించారుజాతీయస్థాయి జెఈఈ మెయిన్స్ పోటీ పరీక్షలో అత్య ధిక పర్సంటైల్ సాధించిన విద్యార్థులను కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ , మాచవరపు కోటేశ్వరరావు యార్లగడ్డ వెంకటేశ్వరావు , ప్రిన్సిపాల్ గుర్రం రామచంద్రయ్య , అకాడమిక్ డీన్ ఏలూరి వంశీకృష్ణ



, ఏవో నిరంజన్ కుమార్ అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

## జెఈఈ మెయిన్స్ ఫలితాలలో హార్వెస్ట్ విజయభేరి

**ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:**
సోమవారం విడుదలైన జె.యి.యి. మెయిన్స్ మొదటి విడత ఫలితాలలో హార్వెస్ట్ విద్యార్థులు అద్భుతంగా రాణించి, జిల్లా అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నట్లు హార్వెస్ట్ గ్రూప్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవి మారుత్ తెలిపారు. తమ కళాశాల నుండి ప్రస్తుత విద్యా సంవత్సరానికిగాను జె మెయిన్స్ మొదటి విడత పరీక్షలకు 25 మంది విద్యార్థినీ, విద్యార్థులు జిల్లాలోని అత్యుత్తమ పర్సంటేల్ తో జయ కేతనం



ఎగరవేశాలని తెలిపారు. మొత్తం 80 మందికి పైగా ఖివిద్యార్థులు మెయిన్స్ పరీక్షలో అర్హత సాధించారని కరస్పాండెంట్ పి.రవి మారుత్ , ప్రిన్సిపాల్ ఆర్. పార్వతీ రెడ్డి విద్యార్థులను అభినందిస్తూ జె.యి.యి. మెయిన్స్ రెండవ విడతలో కూడా మంచి పర్సంటైల్ ను సాధించాలని విద్యార్థులకు సూచించారు. పటిష్ట ప్రణాళికు, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం నిరంతర పర్యవేక్షరతో ఈ అద్భుత ఫలితాలు సాధించామన్నారు.

## జెఈఈ మెయిన్స్‌లో స్టెమ్స్పార్క్ విద్యార్థులు విజయదుంధుభి

**ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** స్థానిక శ్రీనగర్ కాలనిలోని స్టెమ్స్పార్క్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు జె.ఈ.ఈ. మెయిన్స్ ఫలితాలలో అద్భుతమైన ప్రతిభతో అత్యధిక పర్సంటైల్ సాధించి విజయదుంధుబి మ్రోగించారు. స్టెమ్స్పార్క్ జూనియర్ కాలేజ్ స్థాపించిన మొదటి సంవత్సరంలోనే జె.ఈ.ఈ. మెయిన్స్ పరీక్షలో మొదటి ప్రయత్నంలోనే వెంకట్ 97.80 పర్సంటైల్ సాధించి విజయఢంకా మ్రోగించడం జరిగింది. 97.80 పర్సంటైల్తో పాటు, జ్ఞానశ్రీ (95), నాగ కార్తికేయ (93) తరుణ్సాయి (91) పర్సంటైల్తో పాటు మరెంతో మంది



విద్యార్థులు అత్యధిక పర్సంటైల్స్ సాధించడం జరిగింది. ఈ సందర్భంగా స్టెమ్స్పార్క్ కాలేజ్ డైరెక్టర్ కొండా శ్రీధర్రావు అత్యధిక పర్సంటైల్స్ సాధించిన విద్యార్థులను అభినందించి మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్జ్వల భవిష్యత్కు వారి లక్ష్యాలను సాధించడానికి స్టెమ్స్పార్క్ కాలేజ్ ఒక వారధిగా ఉంటుందని తెలియ జేసారుఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## కొలువుదీరిన మున్సిపల్ పాలకవర్గాలు

**– ఉమ్మడి జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎన్నిక**

**– క్యాంపుల నుండి నేరుగా కార్యాలయాలకు వచ్చిన కౌన్సిలర్లు...**

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం :** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మున్సిపాలిటీల చైర్మన్, వైస్ చైర్మన్,మేయర్, డిప్యూటీ మేయర్ ల ఎన్నిక సోమవారం ప్రశాంతంగా జరిగింది. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అధికారులు పోలీసు బందోబస్తు మధ్య ఎన్నికలు నిర్వహించారు. వివిధ పార్టీల నుండి గెలిచిన కౌన్సిలర్లు,కార్పొరేటర్లు వారి వారి క్యాంపులు నుండి ప్రత్యేక బస్సులలో నేరుగా ప్రభుత్వ కార్యాలయాలకు చేరుకున్నారు. ఆయా కార్యాలయాల్లో పార్టీల వారీగా ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కుర్చీలలో వారు ఆసీనులైయ్యారు. అనంతరం అధికారులు చైర్మన్,వైస్ చైర్మన్ల ఎన్నిక ఏ విధంగా ఉండనిందో వివరించారు. అనంతరం కౌన్సిలర్లు కార్పొరేటర్లతో ప్రమాణ స్వీకారం చేయించి అనంతరం చైర్మన్,వైస్ చైర్మన్ ల ఎన్నిక కొరకు నామినేషన్లను స్వీకరించారు. కాగా జిల్లాలో ఏదుల పురం, వైరా,మధిర, కల్లూరు, సత్తుపల్లి మున్సిపాలిటీలకు జరిగిన ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకున్న సంగతి విధితమే.. చైర్మన్,వైస్ చైర్మన్ స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుచుకోవడం జరిగింది.అయితే ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు..ఈ 5 మున్సిపాలిటీలలో ఎన్నికైన కౌన్సిలర్లు వారి బంధువులు రాకతో కోలాహాలంగా కనిపించాయి. చైర్మన్, వైస్ చైర్మన్ లు ఎన్నిక అనంతరం వారికి శుభాకాంక్షలు చెప్పేందుకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. శాలువాలు బొకేలతో నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్ లను సన్మానించి సత్కరించారు. పలు శాఖలకు చెందిన అధికారులు సైతం వారిని కలవడానికి పోటీపడ్డారు. వివిధ రాజకీయ పార్టీ నాయకులు,,కార్యకర్తలు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

**– ఏదులాపురం చైర్మన్ గా పోకబత్తిన అనిత...**

ఏదులాపురం కొత్త మున్సిపాలిటీ తొలి చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీకి చెందిన పోకబత్తిన అనిత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు .వైస్ చైర్మన్ గా తమ్మినేని నవీన్ లను ఎన్నుకున్నారు.ఇటీవల జరిగిన ఎన్నికల్లో మొత్తం 32 వార్డులకు గాను 24 వార్డులను కాంగ్రెస్ గెలుచుకున్నది. ఇండిపెండెంట్ గా గెలిచిన కౌన్సిలర్ సత్యావతి కూడా కాంగ్రెస్ పార్టీ లో చేరడంతో వారి బలం 25 కు చేరింది. సోమవారం సభ్యుల ప్రమాణ స్వీకారం అనంతరం నామినేషన్లను స్వీకరించడంతో రాష్ట్ర మంత్రి పొంగలి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాల ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి హైదరాబాదు నుండి వచ్చిన సీల్డ్ కవర్ ను ప్రిసీడింగ్ అధికారి అయిన జిల్లా అదనపు కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డికి అందజేశారు. ఇంకా ఏమైనా నామినేషన్లు ఉన్నాయా అని అడిషనల్ కలెక్టర్ సభ్యులని అడగగా ఏమీ లేవని సమాధానం చెప్పారు. అనంతరం సీల్ కవర్ ను ఓపెన్ చేసి చైర్మన్, వైస్ చైర్మన్ ల పేర్లు చదివి వినిపించారు. చైర్మన్ గా 23వ డివిజన్ నుండి గెలుపొందిన పోకబత్తిన అనిత,వైస్ చైర్మన్ గా 14వ డివిజన్ నుండి గెలుపొందిన తమ్మినేని నవీన్ లను ఎన్నికయ్యారు. వారితో ప్రొసీడింగ్ అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు. అయితే వీఆర్ఎస్, సిపిఎం నుండి గెలుపొందిన నలుగురు కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం చేశాక వారు బయటకు వెళ్లారు.కానీ సిపిఐ కి చెందిన ముగ్గురు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీకి చెందిన చైర్మన్ వైస్ చైర్మన్ లకు మద్దతు పలికారు. అదేవిధంగా మధిర మున్సిపాలిటీమదిర మున్సిపాలిటీ చైర్మన్ గా సామినేని సుజాత, వైస్ చైర్మన్ గా కోన ధనికుమర్ లు ఎన్నికయ్యారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఎన్నిక ప్రక్రియలో ఎక్స్ అఫీషియో సభ్యుడిగా పాల్గొన్నారు. ఈ ఈ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక కౌన్సిలర్ స్థానాలను గెలుచుకున్నది. హైదరాబాదు నుండి వచ్చిన సీల్డ్ కవర్ ను కౌన్సిలర్ ధని కుమార్ ప్రొసీడింగ్ అధికారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సిహెచ్. నవీన్ కు అందజేశారు. సీల్డ్ కవర్ లో ఉన్న పేర్లను చదివి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రొసీడింగ్ అధికారి ప్రకటించారు. అనంతరం చైర్మన్,వైస్ చైర్మన్ ల తో ప్రమాణ స్వీకారం చేయించారు. అదేవిధంగా వైరా మున్సిపాలిటీ చైర్మన్ గా కాపా చంద్రకళ,వైస్ చైర్మన్ గా కట్ల సంతోష్ లను ఎన్నుకున్నారు. ప్రొసీడింగ్ అధికారి, ఖమ్మం ఆర్డీవో జి నరసింహరావు ముందుగా కౌన్సిలర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. హైదరాబాదు నుండి వచ్చిన సీల్డ్ కవర్ ను ఓపెన్ చేసి అందులో ఉన్న చైర్మన్,వైస్ చైర్మన్ ల పేర్లను ప్రకటించి వారితో ప్రొసీడింగ్ అధికారి ప్రమాణస్వీకారం చేయించారు. ఈ ఎన్నిక ప్రక్రియలో స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అఫీషియల్ సభ్యునిగా పాల్గొన్నారు.అదేవిధంగా సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ గా మహమ్మద్ రెహనా బేగం, వైస్ చైర్మన్ గా భానోత్ సుమలతను ఎన్నుకున్నారు. ప్రొసీడింగ్ అధికారిగా కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ విధులు నిర్వహించారు. ముందుగా సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించి సీల్డ్ కవర్లో ఉన్న చైర్మన్ వైస్ చైర్మన్ లను ప్రకటించి అనంతరం వారితో ప్రమాణస్వీకారం చేయించారు. కల్లూరు మున్సిపల్ చైర్మన్ గా ధరావత్ మోహన్,వైస్ చైర్మన్ గా శీలం కోటేశ్వరిలు ఎన్నికయ్యారు. ప్రొసీడింగ్ అధికారి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి ముందుగా కౌన్సిలర్లతో ప్రమాణస్వీకారం చేయించారు.అనంతరం సీల్డ్ కవర్ లో ఉన్న చైర్మన్, వైస్ చైర్మన్ ల పేర్లను ప్రకటించారు. ఒకటే నామినేషన్ దాఖలు కావడంతో వారు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. అనంతరం చైర్మన్ వైస్ చైర్మన్ ల తో ప్రమాణ స్వీకారం చేయించారు.




## నైపుణ్యాభివృద్ధి దిశగా రిక్రూట్‌మెంట్ శిక్షణ

**ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:**




ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థినుల ఉపాధి అవకాశాలను మెరుగుపరచే లక్ష్యంతో, హైదరాబాద్ లోని ఐటీ కర్వ్ సంస్థ సహకారంతో ఒక వారం రోజుల క్యాంపస్ రిక్రూట్‌మెంట్ శిక్షణ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ ఒక వారం రోజుల క్యాంపస్ రిక్రూట్‌మెంట్ శిక్షణ కార్యక్రమం విద్యార్థినుల కెరీర్ అభివృద్ధికి ఎంతో ఉపయోగకరంగా నడుస్తుందని, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించే ఇలాంటి శిక్షణలు విద్యార్థినుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచి, ఉద్యోగ అవకాశాలకు సిద్ధం చేస్తాయని అన్నారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ ఈ సి ఆర్ టి సెషన్లు మా విద్యార్థినుల కెరీర్ ప్రయాణంలో ఒక కీలక మలుపుగా నిలుస్తాయని, ఈ శిక్షణ ద్వారా అప్టిట్యూడ్, లాజికల్ రీజనింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్, గ్రూప్ డిస్కషన్‌లు, టెక్నికల్ హెచ్ఆర్ ఇంటర్వ్యూ పద్ధతులు, రెజ్యూమ్ తయారీ, అలాగే కెరీర్ ప్లానింగ్ వంటి అంశాలపై ప్రాయోగిక శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా ఐటీ కర్వ్ ఫౌండర్ శరణ్యారామ్ మాట్లాడుతూ క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ట్రైనింగ్ విద్యార్థుల కెరీర్ అభివృద్ధిలో అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ , కళాశాలకు చెందిన వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, ఫైనల్ ఇయర్ విద్యార్థినులు పాల్గొన్నారు.

## కేసీఆర్ నాయకత్వం చారిత్రాత్మకం

**- అభిలాష గొడిశాల**

**ఖమ్మం ఫిబ్రవరి 16, ప్రభాత వార్త:**




తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ కువైట్ అధ్యక్షురాలు అభిలాష గొడిశాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కేసీఆర్ జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో జరుపుకోవాలనే ఉద్దేశంతో రక్తదానం నిర్వహించి అనంతరం కేక్ కట్ చేసి ప్రతి ఒక్కరు కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దీర్ఘాయుష్షు, మంచి ఆరోగ్యం కలిగి మరిన్ని సంవత్సరాలు ప్రజాసేవ చేయాలని, తెలంగాణ రాష్ట్ర సాధన నుంచి రాష్ట్ర అభివృద్ధి వరకు కేసీఆర్ అందించిన నాయకత్వం చారిత్రాత్మకమని కొనియాడారు. త్వరలోనే మళ్లీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ను చూడాలని, రాష్ట్ర అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తున్నామని అధ్యక్షురాలు అభిలాష తెలిపారు.కేసీఆర్ గారి 72వ పుట్టినరోజు వేడుకలు 72 దేశాలలో నిర్వహించాలనే ఆలోచనతో హిమాన్షు ముందుకు రావడం ఎంతో సంతోషకరమని అన్నారు. మహేష్ బిగాల సూచనల మేరకు ప్రతి సంవత్సరం కేసీఆర్ పుట్టినరోజు వేడుకలను ఎలా నిర్వహిస్తున్నామో, అదే విధంగా ఈ సంవత్సరం కూడా ఘనంగా నిర్వహించామని అధ్యక్షురాలు అభిలాష వెల్లడించారు.ఈ కార్యక్రమంలో అభిలాష గొడిశాల, సురేష్ గౌడ్, ప్రమోద్, అయ్యప్ప, జగదీశ్, వసంత్, నరేందర్, జమీల్, రవి, నౌషి, రామ్‌చరణ్, హిమాన్షు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ నిరంకుశ నిర్ణయాలకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన

- ఏఐసీసీ నేత రాహుల్, రేణుకా చౌదరిలకు ఇచ్చిన ఉల్లంఘన నోటీసులు వెనక్కి తీసుకోవాలి
- జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గురిజాల గోపి

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 16:





ప్రధాని నరేంద్ర మోడీ తీసుకుంటున్న నిరంకుశ నిర్ణయాలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గురిజాల గోపి ఆధ్వర్యంలో సోమవారం మణుగూరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏ ఐ సీ సీ అగ్ర నేత రాహుల్ గాంధీ, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరిలపై జారీ చేసిన సభా ఉల్లంఘన నోటీసులను వెంటనే వెనక్కి తీసుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తుందని అన్నారు. ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. ముఖ్యంగా రాహుల్ గాంధీ, రేణుకా చౌదరి వంటి సీనియర్ నాయకులపై అనవసర ఆరోపణలు చేయడం సరికాదని, ఇది కేంద్రం ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమని అన్నారు. కేంద్రంలో ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా తమ నిరసన కొనసాగుతుందని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షి ంచే వరకు పోరాటం చేస్తామని ఆయన ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనం సరోజ, మరియు ఎండి షబానా, కోరి శ్యామల దేరంగుల సుజాత, రెడ్డిబోయిన రేణుక, కన్నాపురం వసంత, కన్నాపురం శైలజ, సౌజన్య డాకూరి, లక్కీశెట్టి హేమలత, సీనియర్ నాయకులు ఎండీ షేరీఫ్, పింగళి మాధవ రెడ్డి, వెంకట చారి, యువజన నాయకులు పార్టీ కార్యకర్తలు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.




## వార్డు సభ్యులకు శిక్షణా తరగతులు

అశ్వాపురం, ప్రభాతవార్త ఫిబ్రవరి 16:




తెలంగాణ పంచాయతీరాజ్ కమిషనర్ మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆదేశాల అనుసరించి పంచాయతీరాజ్ చట్టం 2018 పై అవగాహన కల్పించుటకు నూతనంగా ఎన్నిక కాబడిన అశ్వాపురం మండలంలోని వార్డు సభ్యులకు రెండు విడుతలుగా ఐదు రోజులపాటు మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహించబడుతోంది. మొదటి విడత శిక్షణ కార్యక్రమం పిబ్రవరి 16 వ తారీఖు నుండి 20 వ తారీఖు వరకు నిర్వహించబడుతుండగా ఈ కార్యక్రమాన్ని ఎంపీడీఓ జి. ముత్యాల రావు ప్రారంభించారు. మొదటి విడతలో 12 గ్రామ పంచాయతీల వార్డు సభ్యులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ, ఐదు రోజులపాటు నిర్వహించే ఈ శిక్షణ కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ వార్డు సభ్యులు సమర్థంగా వినియోగించుకుని తమ గ్రామ పంచాయతీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. రెండవ విడత శిక్షణ కార్యక్రమం మిగిలిన 12 గ్రామ పంచాయతీలకు పిబ్రవరి. 23 వ తారీఖు నుండి 27 వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గారు ముత్యాల రావు, యూడీసీ శ్రీమతి డి. పద్మావతి, అశ్వాపురం గ్రామపంచాయతీ కార్యదర్శి దాసరి మల్లేశం, టీఓటీలు మరియు వివిధ గ్రామాల గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేదల కోసం హెల్త్ క్యాంపులు అభినందనీయం

- లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని సేవ కార్యక్రమాలు నిర్వహించాలి
- మణుగూరు ఏరియా ఎస్వోటూజీఎం శ్రీనివాస చారి

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 16:





మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లయన్స్ ఆఫ్ క్లబ్ మణుగూరు, లైన్స్ క్లబ్ మణుగూరు విజన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం మైంది. ఈ కార్యక్రమానికి సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఎస్ వో టూ జీఎం శ్రీనివాసచారి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మణుగూరు ఏజెన్సీ ప్రాంతంలో లయన్స్ క్లబ్ మణుగూరు వారు పేద ప్రజల సంక్షేమ దృష్టిలో పెట్టుకొని ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించి రోగ నిర్ధారణ పరీక్షలు చేసి మందులను ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. అనంతరం మణుగూరు లయన్స్ క్లబ్ చాప్టర్ ప్రెసిడెంట్ పిల్లారి శెట్టి హరిబాబు, ప్రెసిడెంట్ డాక్టర్ షేక్ మీరా హుస్సేన్, జోన్ చైర్పర్సన్ ముత్తం శెట్టి నాగేశ్వరరావులు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అన్న చందంగా. వ్యాధులపై అవగాహన కలిగితే వ్యాధులను నియంత్రించడం సాధ్యమవుతుందని అన్నారు. లయన్స్ ఇంటర్నేషనల్ గ్లోబల్ కాజెస్లో భాగంగా క్యాన్సర్ నిర్ధారణ, ఆర్థోపెడిక్, కార్డియాలజీ గైనకాలజీ, జనరల్ మెడిసిన్ విభాగంలో అపోలో హైదరాబాదు డాక్టర్ల బృందం చే వైద్య పరీక్షలు నిర్వహించి రోగులకు ఉచితంగా మందులను అందజేయడం ఎంతో ఆత్మ సంతృప్తి లభించిందని అన్నారు. ఈ ఆరోగ్య శిబిరంలో షుగర్ నిర్ధారణ బీపీ నిర్ధారణ తదితర టెస్టులు చేసినట్లు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన రోగులకు భోజన సదుపాయం కల్పించినట్లు 460 మంది రోగులు హెల్త్ క్యాంప్ కు వచ్చినట్లు, 150 మంది రోగులకు 2డి ఎకో పరీక్షలు నిర్వహించామని వారు తెలిపారు. తొలుత వైద్యులు ఈ ఆరోగ్య శిబిరంలో వివిధ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సమితి సింగారం సర్పంచ్ మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, వార్డు మెంబర్స్ మానస కృష్ణవేణి, లయన్స్ క్లబ్ అశ్వాపురం స్టార్స్ ప్రెసిడెంట్ నల్లగట్ల సత్య ప్రకాష్, లైన్స్ క్లబ్ మణుగూరు విజన్ ప్రెసిడెంట్ సురేష్, లైన్స్ క్లబ్ మణుగూరు సెక్రటరీ ఎం శ్రీనివాసరావు, ట్రెజరర్ ఆడబాల నాగేశ్వరరావు, పి కృష్ణ, డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్స్ కముజు చంద్రమోహన్, గాజుల రమేష్ కుమార్, డాక్టర్ దుస్సా సమ్మయ్య, గాజుల పూర్ణచంద్రరావు, వి. కృష్ణమోహన్, చింతపల్లి రాంబాబు, కత్తి రాము యాదగిరి, వి నాగేశ్వరరావు, దోసపాటి నాగేశ్వరరావు, భానుమతి, నాగదేవి, వాణి, మెడికల్ అసోసియేషన్ సభ్యులు బి. సత్యనారాయణ, ఆర్ వెంకటేశ్వర్లు, ఎల్లారెడ్డి, వై సురేష్, ప్రసాద్, వేణు, రాధా శ్యామ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అన్నప్రసాద వితరణ

**పాల్వంచ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** పాల్వంచ పట్టణంలోని బొల్లోరిగూడెం శ్రీ లలిత కామేశ్వర స్వామి (శివాలయం) ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం ఘనంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు ఆరు వేల మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ప్రతి సంవత్సరం ఇదే తరహాలో అన్నప్రసాద వితరణ చేయడం ఆనవాయితీగా వస్తోందని ఆలయ ధర్మకర్తలు శివలెంక సుజాత, శివలెంక అశ్వని కుమార్ తెలిపారు. అన్ని దానాల్లోకెల్లా అన్నదానం పవిత్రమైనదని, శివయ్య, అమ్మవారి ఆశీస్సులు, భక్తుల సహాయ సహకారాలతో ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమం నిర్వహించుకోగలుగుతున్నామని, ఇది దేవుడు కల్పించిన అదృష్టంగా భావిస్తున్నామని వారు పేర్కొన్నారు. శివరాత్రి అనంతరం మరుసటి రోజు అన్నదానం చేయడం వల్ల మేలు జరుగుతుందనే భక్తుల విశ్వాసం ఉంది. అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆలయ ధర్మకర్త శివలెంక అశ్విని కుమార్, బొల్లోరిగూడెం కార్పోరేటర్ కుమార్తె పావని రెడ్డి, వికాస తరంగిణి భద్రాద్రి జిల్లా అధ్యక్షురాలు దేవినేని రోజా రమణి, ప్రముఖ అడ్వకేట్ అనుబ్రోలు రాంప్రసాద్, బ్యాంక్ చారి చేతుల మీదుగా ప్రారంభించారు. బొల్లోరిగూడెం కార్పోరేటర్ సీరపు సుగుణ రెడ్డి, నాలుగో డివిజన్ కార్పోరేటర్ చెరుకు భాగ్యలక్ష్మి ్మ అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ అడ్వకేట్ ఐత గంగాధర్ రావు, ఆలయ కమిటీ సభ్యులు శనగ రామచందర్ రావు, సంగ్లోత్ రంజిత్, కేశబోయిన కోటేశ్వర్ రావు, కొత్తచెరువు హర్షవర్ధన్, సాయి, ప్రేమ్ కుమార్, ఆనబత్తుల సురేందర్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# కృష్ణవేణి సీడ్స్ హైబ్రిడ్ కెఎస్941 తోనే అత్యధిక దిగుబడి

పినపాక, ప్రభాతవార్త, ఫిబ్రవరి 16:




కృష్ణవేణి సీడ్స్ హైబ్రిడ్ కెఎస్ 941 రైతులకు మేలు చేస్తూ అత్యధిక దిగుబడిలను ఇస్తూ అధిక లాభాలను ఇస్తుందనికృష్ణవేణి సీడ్స్ ఆర్ఎమ్ రమేష్ అన్నారు. మండలపరిధిలోని జానంపేట, దుగ్నేపల్లి భూపతిరావుపేట, చింతల బయ్యారం, సింగిరెడ్డిపల్లి రాయి గూడెం గ్రామాల రైతులు ఈ రకం మిరప విత్తనాలను ఉపయోగించుకొని ఎక్కువ దిగుబడిని తక్కువ పెట్టుబడితో లాభాలు పొందారని కంపెనీ నిర్వాహకులు అన్నారు. ఈ రకం మిరప పంట వాతావరణ పరిస్థితులను తట్టుకొని వైరస్ ల బారిన పడకుండా తక్కువ పెట్టుబడి వ్యయంతో ఎకరాకు 25 నుంచి 30 క్వింటాల దిగుబడిన పొంది ప్రస్తుత సంవత్సరం ఉన్న రేటుతో ఎక్కువ లాభాలను రైతులు గడించారు. అత్యధిక దిగుబడి పొందిన రైతు పొలాన్ని సందర్శించే చుట్టు ప్రక్కల రైతులుకె ఎస్ 941 మిరప రకం మంచి పంట అమరికను కలిగి ప్రస్తుత పంట ఒక ఎకరానికి కనీసం 25నుండి 30 క్వింటాళ్ల దిగుబడిని ఇచ్చిందని అన్నారు. కంపెనీ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చుట్టుపక్క మండలాలు, గ్రామాల సంబందించిన రైతులు అధిక సంఖ్యలో పాల్గొని కె ఎస్ 941 మిరపరకం అందించిన పంట దిగుబడిని స్వయంగా పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కృష్ణవేణి సీడ్స్ ఎండి శంకర్ రెడ్డి, డిస్ట్రిబ్యూటర్ రాయల చంద్రశేఖర్, కృష్ణవేణి సీడ్స్ ఆర్ ఎమ్ రమేష్, సేల్స్ ఆఫీసర్ రాజు, స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో క్షేత్ర దినోత్సవనికి హాజరయ్యారు.

## పార్టీ నిర్ణయానికే అంతా కట్టుబడాలి

**- ఎమ్మెల్యే కోరం కనకయ్య**

ఇల్లందు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:





ఇల్లందు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపిక విషయంలో పార్టీ నిర్ణయాన్ని ప్రతి ఒక్క కౌన్సిలర్ అంగీకరించాల్సిందేనని ఎమ్మెల్యే కోరం కనకయ్య కోరారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కౌన్సిలర్లతో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నేడు అమావాస్య అయినప్పటికీ ఉదయం 11 గంటల నుండి 12 గంటల మధ్యలో కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం, చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక పూర్తిచేయడం జరుగుతుందన్నారు. మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ల పేర్లను పార్టీ షీల్డ్ కవర్ లో పంపించడం జరుగుతుందని, దానిని ఎన్నికల ప్రొసీడింగ్ అధికారికి అందజేయున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రొసీడింగ్ అధికారి ఆ షీల్డ్ కవర్లను ఓపెన్ చేసి చైర్మన్, వైస్ చైర్మన్ లను ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ 19 మంది, ఇద్దరూ స్వతంత్ర అభ్యర్థులు ఉదయం 10:30 గంటలకు వరకు మున్సిపల్ కార్యాలయం వద్దకు చేరుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్, సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల పెన్నిధి కౌన్సిలర్ సారయ్య

**- ఉప్పలమ్మ కుటుంబానికి రూ. 11 వేల ఆర్థిక సాయం**

**- కష్టాల్లో ఉన్నవారికి అండగా ఉంటా..**

**- 13వ వార్డు కౌన్సిలర్ దండు సారయ్య భరోసా**

ఇల్లందు,ఫిబ్రవరి16,ప్రభాతవార్త:



పదవి అనేది కేవలం అధికారం కోసం కాదని, ప్రజలకు సేవ చేసేందుకేనని ఇల్లందు మున్సిపల్ 13వ వార్డు కౌన్సిలర్ శివశక్తి దండు సారయ్య (సారిక చౌదరి) మరోసారినిరూపించుకున్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో తాను ఎప్పుడూ ముందుంటానని ఆయన చాటిచెప్పారు.మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు ఆర్ అండ్ ఆర్ కాలనీకి చెందిన ఇట్టబోయిన ఉప్పలమ్మ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న కౌన్సిలర్ సారయ్య సోమవారం మృతురాలి నివాసానికి వెళ్లి, ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, తక్షణ సాయంగా రూ. 11,000 (పదకొండు వేల రూపాయలు) నగదును అందజేశారు. "ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకోవడం వల్లే 13వ వార్డు ప్రజలు నన్ను ఆశీర్వదించి గెలిపించారు. ఆ నమ్మకాన్ని ఎప్పటికీ నిలబెట్టుకుంటాను."13వ వార్డుతో పాటు ఇల్లందు, జనగాం పట్టణాల్లో ఎవరికి ఏ కష్టం వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని కోరారు.ఆరోగ్య సమస్యలు ఉన్నా, పేద కుటుంబాల్లో ఎవరైనా మరణించినా తన వంతు సహాయం ఎప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు.ప్రజల అవసరాలనుతీర్చడమే తన ప్రథమ ప్రాధాన్యత అని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన స్వతంత్ర కౌన్సిలర్లు

ఇల్లందు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:



మున్సిపల్ 1, 22 వ వార్డు స్వతంత్ర కౌన్సిలర్లు షేక్ సైదుమియా, కొర్లపాటి శివ కిరణ్ లు సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఎమ్మెల్యే కోరం కనకయ్య పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. వార్డు ప్రజలు నమ్మకంతో ఓటు వేసి గెలిపించడం జరిగిందని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని కోరారు. వార్డు కౌన్సిలర్లు నిత్యం ప్రజల మధ్యనే ఉండాలని వారికి ఎలాంటి ఆపద వచ్చిన అండగా ఉండాల్సిన బాధ్యత ఉందని తెలిపారు.

## సామాన్యులకు చుక్కలు చూపిస్తున్న చికెన్ ధరలు

**- చికెన్ ధరలు తగ్గుముఖం పట్టిన దుకాణాలలో తగ్గని వైనం**

**- ధరలు తగ్గిన రిటైల్ హోల్ సేల్ వ్యాపారుల మాయాజాలం**

**- దుకాణాలలో కొలతల తూనికల అధికారుల పరివేక్షణ కరువు**

టేకులపల్లి ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :

పోషక ఆహార పదార్థాలలో రారాజు అయినటువంటి చికెన్ కోడిగుడ్ల ధరలు కొండెక్కి నెమ్మదిగా ధరలు తగ్గుముఖం పట్టిన వ్యాపారస్తుల మాయాజాలం తో తగ్గుముఖం పట్టణ వైనం సామాన్య కుటుంబాలు పండగపూటల వేళ అధిక ధరలు పెట్టి మటన్ కొనలేని పరిస్థితిలో చికెన్ కోడిగుడ్ల తోని పండగను పెట్టుకునే పరిస్థితి టేకులపల్లి మండల వ్యాప్తంగా వ్యాపారస్తులు కుమ్మక్కై ధరలు తగ్గుముఖం పెట్టిన అవే పండగల అమ్మిన ధరలకు అమ్ముతూ సామాన్యుడు జేబులను ఖాళీ చేస్తూ లక్షలు సొమ్ము చేసుకుంటున్నారు సామాన్య కుటుంబాలకు అందుబాటులో ఉండే చికెన్ కోడి ధర లైవ్ మార్కెట్లో ..120 నుండి 150 రూపాయలు వరకు కేజీ చికెన్ ను 250 నుండి 300 ధరలకు సొమ్ము చేసుకుంటున్న పర్యవేక్షి ంచాల్సిన కొలతల అధికారులు ఎక్కడ తనిఖీలు చేసి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని సామాన్య ప్రజానీకం వాపోతున్నారు సామాన్య జనాలు చికెన్ ప్రియులు కొండెక్కిన ధరను చూసి ఆశ్చర్యపోతున్నారు వారి వంతు అవుతుంది.

**- అధికారుల పర్యవేక్షణ కరువు :**

సంబంధిత కొలతల తూనికల పర్యవేక్షణ అధికారులు ఎక్కడ పర్యవేక్షి ంచిన సందర్భాలు కనిపించవు ధరలు పెరిగినప్పుడు పెంచుకునే వ్యాపారస్తులు తగ్గించినప్పుడు మాత్రం తగ్గించకుండా అవే పాత ధరలు అమ్ముతూ సామాన్య ప్రజల జేబులను గుల్ల చేస్తున్న పరిరక్షణ మాత్రం ఎక్కడ ఉండవు అని చికెన్ ప్రియులు పలువురు వాపోతున్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకై దరఖాస్తు అందించండి: సర్పంచ్ అనిత

పినపాక,ప్రభాతవార్త,ఫిబ్రవరి 16:

గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రజల సమస్యల పరిష్కారం కై నేడు సీతారాంపురం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు గ్రామ పంచాయతీ సర్పంచ్ అనిత తెలిపారు.సమావేశంఉదయం 10 గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గ్రామాభివృద్ధి,ప్రభుత్వ పథకాల అమలు,ప్రజా సమస్యలపై చర్చించడంతో పాటు గ్రామానికి సంబంధించిన ముఖ్య నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలిపారు.ముఖ్యంగా రేషన్ కార్డులు,ఆధార్, ఓటర్ ఐడీ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించి, అవసరమైన వివరాలు సేకరించనున్నట్లు ఆమె పేర్కొన్నారు.సమావేశానికిగ్రామ ప్రజలు తప్పనిసరిగా హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని పంచాయతీ అధికారులు కోరారు.సమావేశానికి అవసరమైన పత్రాలు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి గ్రామ ప్రజలందరూ సహకరించాలని గ్రామ పంచాయతీ సర్పంచ్ కోరారు.





## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## ఇల్లందులో శివనామ స్మరణామృతం

- ఉమా గణపతి ఆలయంలో వైభవంగా మహాశివరాత్రి వేడుకలు
- కనుల పండువగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం..
- మహా అన్నదాన కార్యక్రమం..
- సేవా స్ఫూర్తిని చాటిన వాసవి క్లబ్ సభ్యులు

ఇల్లందు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక ఆమ్‌బజార్‌లోని ఉమా గణపతి శివాలయం భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం ఉదయం 5 గంటల నుంచే ఆలయ పురోహితులు సోమేశ్వర శర్మ, భరత్వాజ్ శర్మ ఆధ్వర్యంలో ఉమామహేశ్వరులకు మహాన్యాస పూర్వక అభిషేకాలు, విశేష అలంకరణలు, మంగళ వాద్యాల మధ్య ఘనంగా నిర్వహించారు. సాయంత్రం స్వామివారి ఊరేగింపు అనంతరం శివపార్వతుల ఎదురుకోలు నిర్వహించి, అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని జరిపారు. అనంతరం లింగోద్భవ కాలంలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించగా, ఆలయం అంతటా శివనామ స్మరణతో భక్తి పారవశ్యం అలుముకుంది. సోమవారం శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించి, మహా అన్నదాన కార్యక్రమంలో వందలాది మంది భక్తులు హాజరయ్యారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు ఇల్లందు వాసవి క్లబ్, వాసవి వనితా క్రౌన్ ఆధ్వర్యంలో మజ్జిగ, ప్రసాదాలను పంపిణీ చేశారు. శ్రీ ఉమాగణపతి శివాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని కార్యక్రమాలు అత్యంత అద్భుతంగా, క్రమబద్ధంగా నిర్వహించబడగా, వందలాది మంది భక్తులు పాల్గొన్నప్పటికీ ఎక్కడా ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మహాశివరాత్రి వేడుకలు భక్తి, సంప్రదాయం, సామూహిక సేవాస్ఫూర్తికి ప్రతీకగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో ఉమా గణపతి శివాల్నాయ ఆలయ కమిటీ మెంబర్స్ సిహెచ్ చక్రధర్, యెలుగూరి మధుబాబు, జి సురేష్, ఆర్.శంకర్, పి.రాజు, ఎస్ మహేష్, ఎన్.ఆనందరావు, ఎస్. సుబ్బారావు, కె.భాస్కర్, వై. మనోజ్, ఇల్లందు ఆర్యవైశ్యులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.



## ఇల్లందు మున్సిపల్ కార్యాలయంలో కొలువుదీరిన బిఆర్ఎస్ కొత్త కౌన్సిలర్లు

ఇల్లందు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:

మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ కౌన్సిలర్ గా ఎన్నికైన దండు సారయ్య, పింగళి అనూహ్య, పాబోలు స్వాతి లచే సోమవారం మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో ప్రొసిడింగ్ ఆఫీసర్, కొత్తగూడెం ఆర్డిఓ మధు ప్రమాణ స్వీకారం చేయించారు. ఇందులో 18వ వార్డు కౌన్సిలర్ పాబోలు స్వాతి రెండవసారి ఎన్నిక కాగా, 13, 19వ వార్డు కౌన్సిలర్లు దండు సారయ్య, పింగళి అనూహ్య మొదటి సారి ఎన్నికయ్యారు. ఉదయం 11:30 గంటల సమయంలో ప్రొసీడింగ్ అధికారి ప్రమాణస్వీకారం చేయించడం జరిగింది.

# గట్టుగూడెం గుట్టపై దర్శనమిచ్చిన శివలింగం

### చూడటానికి వెళ్తున్న చుట్టుపక్కల భక్తులు

### భక్తులు వెళ్ళొద్దంటూ ఫారెస్ట్ అధికారులు

### బిజెపి, హిందు సంఘాలతో వెళ్ళి పూజలు చేసిన భక్తులు

*దమ్మపేట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:*

దమ్మపేట మండల పరిధిలోని గట్టుగూడెం గ్రామ శివారులో గల ఓ గుట్ట మీద శివ లింగం దర్శనం అయింది. గిరిజనులకు కనిపించిన ఈ శివ లింగంను దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో గుట్టపైకి భక్తులు వెళ్ళేందుకు ప్రయత్నిస్తుండగా అటవీ అధికారులు దేవుణ్ణి చూడటానికి భక్తులను వెళ్ళనీయకుండా అడ్డుకుంటున్న క్రమంలో ఈ సమాచారంను హిందూ సంఘాల నాయకులకు తెలిపారు. ఈక్రమంలో సోమవారం హిందూ సంఘాల వారు గ్రామస్థులకు అండగా ఉండి బిజెపి, హిందూ సంఘాల నాయకులు కలిసి గుట్ట మీద వెలిసిన శివయ్య దగ్గరకు వెళ్ళారు. శివయ్యను






దర్శించుకొని పాలాభిషేకం నిర్వహించి పూజలు జరిపారు. భక్తులకు గ్రామస్థులకు బీజేపీ పార్టీ, హిందూ సంఘాలు అండగా ఉంటాయని దేవుడు విషయంలో ఎవరు ఇబ్బంది పెట్టిన మేము మీకు తోడుగా ఉన్నా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ నాయకులు తంబ ళ్ల రవి, సీనియర్ నాయకులు విశ్వేశ్వరరావు, రామదండు మహిళ అద్యక్షు రాలు నాగవర్ధనమ్మ, మల్లేష్, చారి గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జారెకు ప్రశంసల వెల్లువ

*దమ్మపేట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీకి ఘనవిజయం అందించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణకు పలువురు ప్రశంశిస్తూ అభినందనలు తెలుపుతున్నారు. సోమవారం మండలంలోని గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో పలువురు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అశ్వారావుపేట ను మున్సిపాలిటీ సాధించుకొని, ఇటీవలే జరిగిన మున్సిపాలిటీ ఎన్నికలలో అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో 22 వార్డులకు గాను ఎమ్మెల్యే జారే ఎన్నికల ప్రచార వ్యూహంతో వారు చేసిన అభివృద్ధి సంక్షేమ కార్య క్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకొని వెళ్లి, మున్సిపాలిటీ ఎన్నికల సమరభేరి మోగినప్పటి నుండి అశ్వారావుపేటలోనే మఖాం వేసి ప్రతి గడప గడపకు తిరుగుతూ తనదైన శైలిలో, వినూత్న రీతిలో ప్రచారములో పాల్గొన్నారు. ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేసినప్పటికీ, దీటైన సమాధానాలతో తన అనుచర గణంతో పక్కా ప్రణాళికతో ఓటింగ్ సరళిని, ఓట్ మ్యాపింగ్ ప్రక్రియను పక్కాగా అమలు చేసి 17 స్థానాలలో కాంగ్రెస్ పార్టీ వార్డు కౌన్సిలర్లను గెలిపించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మున్సిపల్ శాఖ మంత్రి వర్యులకు బహుమతిగా ఇవ్వడం జరిగింది. ఇంతటి ఘన విజయం అందించిన ఎమ్మెల్యే జారెను ఈ గెలుపులో సహకారం అందించిన ఇంచార్జ్ మంత్రివర్యులు కొండ సురేఖకి, ముద్దుబిడ్డ రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావుకి, ఎమ్మెల్యే జారే అభిమానులకు, జూపల్లి రమేష్ అభిమానులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు, అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ జారే సైన్యం సభ్యులు కాక రమేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు పాలకుర్తి సుమిత్, ఎండి ఫజల్ భక్షి , సురభి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌గా జూపల్లి దంపతులు

### ప్రమాణ స్వీకారం చేసిన కౌన్సిలర్‌లు

### శుభాకాంక్షల వెల్లువ

*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌లుగా జూపల్లి దంపతులు ప్రమాణ స్వీకారం చేశారు. అశ్వారావుపేట తొలి మున్సిపల్








చైర్మన్‌గా జూపల్లి శశికళ, వైస్ చైర్మన్‌గా జూపల్లి రమేష్‌లు సభ్యుల మధ్య ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో మొదటి సారి మున్సిపాలిటీగా మారిన అశ్వారావుపేట పీఠంపై దంపతులు కౌన్సిలర్‌లుగా గెలిచి ప్రమాణ స్వీకారం చేయడం చరిత్రలో నిలిచిపోయే ఘట్టంగా నిలిచింది. అదే విధంగా ఇతర 19 మంది కౌన్సిల్ సభ్యులు వార్డుల వారీగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇదిలా ఉండగా కొలువుదీరిన నూతన మున్సిపాలిటీ పాలకవర్గ సభ్యులకు పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు. చైర్మన్, వైస్ చైర్మన్‌లకు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సమక్షంలో పట్టణ నాయకులు, మీడియా ప్రతినిధులు, పలు సంఘాల నాయకులు, ప్రతినిధులు బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇదిలా ఉండగా ప్రమాణ స్వీకారం అనంతరం బాణసంచా కేల్చి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు సందడి చేశారు. దీంతో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొన్నది.

## డిఈ కార్యాలయానికి తాళం వేసిన రైతులు

*తల్లాడ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త*

ఏన్కూరు ప్రధాన కాలువ నుండి సిరిపురం మేజర్‌కు తెలగారం మైనర్‌కు నీరు రాకపోవడాన్ని నిరసిస్తూ సోమవారం తల్లాడ ఎన్ఎస్‌పి డిఈ కార్యాలయానికి రైతులు తాళం వేసి నిరసన తెలిపారు. గత వారం రోజుల నుండి కార్యాలయం చుట్టూ తిరిగి నీటిని విడుదల చేయాలని కోరుతున్నా పట్టించుకోకపోవడంతో రైతులకు కోపం వచ్చి నేరుగా డిఈ కార్యాలయానికి తాళం వేసి అక్కసు వెళ్ళగక్కారు. ఈ సందర్భంగా రైతులు కల్లూరు ఈఈకు ఫోన్ చేసి, తమ పరిస్థితిని వివరించగా రేపటి కల్లా సిరిపురం మేజర్‌కు, తెలగారం మైనర్‌కు నీరు విడుదల చేస్తామని హామి ఇవ్వడంతో ధర్నా విరమింపజేశారు. ఈ సందర్భంగా సిపిఎం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ చీడ పీడలతో రైతులు ఇబ్బందులు పడుతుండగా మరో వైపు నీరు రాక పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొనడంతో రైతు పరిస్థితి దుర్భరంగా తయారైందని ప్రభుత్వం ఇప్పటికైనా రైతులు నష్టపోకుండా ఉండటం కోసం ఇరిగేషన్ అధికారులు సాగునీరు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, రైతు సంఘం నాయకులు పులి కృష్ణయ్య, నల్లమోతు మోహన్‌రావు, గుండ్ల నాగయ్య, చెన్నకాయల నరసింహారావు, దగ్గుల భద్రారెడ్డి, సాయిన్ని ప్రకాశరావు, ఈలప్రోలు హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.






# పేట మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలి

### అందరూ సమిష్టిగా క షి చేయాలి

### !! ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

*అశ్వారావుపేట అర్బన్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:*

ఆదర్శ మున్సిపాలిటీగా అశ్వారావుపేట మున్సిపాలిటీని తీర్చిదిద్దేందుకు అందరూ సమిష్టిగా పనిచేయాలని స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. సోమవారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ






అధ్యక్షతన జరిగింది. కాగా అశ్వారావుపేట నూతన మున్సిపాలిటీ తొలి చైర్మన్‌గా ఎన్నికైన జూపల్లి శశికళ, వైస్ చైర్మన్‌గా ఎన్నికైన జూపల్లి రమేష్ బాబు, మిగిలిన కౌన్సిలర్ సభ్యుల ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం నూతన చైర్మన్, వైస్ చైర్మన్ కౌన్సిలర్‌లకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రతి ప్రజాప్రతినిధి ప్రధాన బాధ్యత అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధే తన లక్ష్యమని రాజకీయ భేదాభిప్రాయాలు పక్కన పెట్టి ప్రజా సమస్యల పరిష్కారంలో ఏకమై పని చేయాలని ఆయన సూచించారు. స్వార్థ ప్రయోజనాలు కాకుండా ప్రజాహితాన్ని ముందుంచుకుని పారదర్శకంగా నిబద్ధతతో సేవ చేయాలని నూతన ప్రజాప్రతినిధులకు హితవు పలికారు. అశ్వారావుపేట పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధి, పరిశుభ్రత, తాగునీరు, వీధి దీపాలు, డ్రైనేజీ వంటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

## కెసిఆర్ జన్మదిన వేడుకలు జయప్రదం చేయాలి

*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:*

తెలంగాణ జాతిపిత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను జయప్రదం చేయాలని బిఆరఎస్ పట్టణ అద్యక్షులు సత్యవరపు సంపూర్ణ కోరారు. నేడు అనగా మంగళవారం నాయకులు కాసాని చంద్రం నివాసంలో ఉదయం 10గంటలకు కేక్ కటింగ్ కార్యక్రమం ఉంటుందని కావున ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసిన కౌన్సిలర్‌లు, నియోజకర్గ నాయకులు, కెసిఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై పుట్టిన రోజు వేడుకలను జయప్రదం చేయాలని సంపూర్ణ కోరారు.



# వైరా మున్సిపల్ చైర్ పర్సన్ గా... డాక్టర్ కాప చంద్రకళ

**కలిసి వచ్చిన సామాజిక వర్గం**

**అందరికీ రుణపడి ఉంటా**

**వైరా మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపిస్తా**

**నూతన మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ**

*వైరా టౌన్ ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త)*

వైరా మున్సిపల్ చైర్ పర్సన్ గా డాక్టర్ కాపా చంద్రకళ ఉత్కంఠ భరితమైన రీతిలో ఎన్నికయ్యారు. తొలుత బొర్రా రాజశేఖర్ సతీమణి ఈ పదవికి అన్ని రకాలుగా ప్రయత్నాలు చేసి విఫలమయ్యారు. చివరికి డాక్టర్ కాపా చంద్రకళకే వైరా మున్సిపల్ చైర్మన్ పీఠం దక్కింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాకు అన్ని విధాలుగా సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు ముందుగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాని నన్ను అధిష్టానం చైర్పర్సన్ గా ఎంపిక చేయటం నా జీవితంలో మర్చిపోలేని సంఘటనని ఈ సందర్భంగా పేర్కొన్నారు. వైరా మునిసిపాలిటీని అన్ని రంగాల అభివృద్ధి చేసి చూపిస్తానని అవినీతి రహిత పరిపాలన అందించటమే నా ముఖ్య ఉద్దేశమని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. వివరాల్లోకి వెళితే .వైరా మున్సిపల్ చైర్పర్సన్ పదవి ఎవరిని వరిస్తుందో అనే విషయంపై సర్వత్రా చర్చ జరిగింది.చైర్మన్ పీఠం జనరల్ మహిళకు కేటాయించడంతో..ముగ్గురు పేర్లు తెరపై నిలిచాయి. అందులో ముఖ్యంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాంపుడి రోశయ్య కోడలు రాంపుడి రాజ్యలక్ష్మి ్మ పేరు ప్రతిపాదనలో ఉన్నట్లు కూడా వార్తలు వినిపించాయి. 15వ వార్డులో బరిలో నిలిచిన ఆమె కొద్ది ఓట్ల తేడాతో ఓటమి పొందారు..మరో ఇద్దరు ప్రముఖ వైద్యులు డాక్టర్ కాపా మురళీకృష్ణ సతీమణి డాక్టర్ కాపా చంద్రకళ, మరొకరు రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ ప్రస్తుత వైరా సొసైటీ అధ్యక్షులు బొర్రా రాజశేఖర్ సతీమణి బొర్రా ఉమాదేవి పేర్లు ప్రస్తుతం హాట్ టాపిక్ గా నిలుస్తున్నాయి.. వీరిద్దరిలో అదృష్టవంతులు ఎవరా అనే విషయంపై.. ఉత్కంఠ తెరదీశారు. అయితే వైరా మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నిక పై అధిష్టానం ఒక ఖచ్చితమైన ప్రమాణాలను పాటిస్తూ... ఆ ప్రామాణాలకు అనుగుణంగా ఉన్న వ్యక్తికి. కాపా చంద్రకళను . చైర్మన్ పదవికి ఎంపిక చేశారు.సామాజిక వర్గం,రాజకీయ నేపథ్యం,సామాజిక సేవ, తదితర అంశాలను అధిష్టానం పరిగణలోకి తీసుకొని పరిశీలించిన నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటివరకు వైరాకు చెందిన స్థానికులైన వ్యక్తులకు సామాజిక అంశాలను బేరీజు చేసుకుని పదవులకు ఎంపిక చేసింది..వైరాకు చెందిన బీసీ గౌడ సామాజిక వర్గానికి పెద్దపీట వేస్తూ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా నూతి సత్యనారాయణ గౌడ్ ను, అదేవిధంగా రాష్ట్ర హస్త కళల చైర్మన్గానాయుడుసత్యనారాయణ, రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, అంతే కాకుండా వైరా సొసైటీ అధ్యక్షులు బొర్రా రాజశేఖర్ గౌడ్ ను అధిష్టానం నియమించింది. ప్రస్తుతం సామాజిక వర్గానికి సంబంధించి ఓసి కమ్మ సామాజిక వర్గానికి అవకాశం కల్పించింది. సమన్యాయం ప్రాతిపదికన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వ్యూహాత్మకంగా అడుగులు వేసింది.. ప్రస్తుతం అదే సామాజిక వర్గానికి చెందిన వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డులో పోటీ చేసి 286 ఓట్ల మెజార్టీతో గెలుపొందిన ప్రముఖ సామాజిక వేత్త డాక్టర్ కాపా మురళీకృష్ణ సతీమణి డాక్టర్ కాపా కు అధిష్టానం చైర్మన్ పదవికి నియమించింది.. డాక్టర్ కాపా మురళీకృష్ణ కుటుంబం పుట్టు కాంగ్రెస్ గా ఉండటం.కాపా మురళీకృష్ణ పెద్దనాన్న కాపా అప్పయ్య కరుడుగట్టిన కాంగ్రెస్ వాది గా,క్రియాశీల రాజకీయాల్లో ఉంటూ వైరా మండల పరిధిలోని స్టేజి పినపాక లో కొంతకాలం, అనంతరం తల్లాడ మండలంలో గొల్లగూడెం గ్రామంలో పరిసర ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిలో ఆయనది క్రియాశీలక పాత్ర.కాపా అప్పయ్య తమ్ముడు మండలంలో అందరికీ సుపరిచితుడు కాపా రామారావు తనయుడు కాపా మురళీకృష్ణ అన్నయ్య ఐనా కాపా సుధాకర్ ప్రస్తుతం తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా పనిచేస్తున్నారు.అంతేకాక ఆయన వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా కూడా పనిచేస్తున్నారు.. ఆయన కూడా తండ్రి



బాటలో నడుస్తూ కాంగ్రెస్ పార్టీ లో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు.తొలినాటి నుండి కాపా కుటుంబం కాంగ్రెస్ కుటుంబంగా పేరొందింది అంతేకాకుండా.. డాక్టర్ కాపా మురళీకృష్ణ మేనమామ శుభోదయం ఉదార విద్యాసంస్థ అధినేత పూనాటి అప్పారావు ఎంతోమంది విద్యార్థులకు అపన్న హస్తంగా నిలుస్తూ.ఉన్నత చదువులకు ఆర్థికంగా చేయూతనందిస్తూసంఘసంస్కర్తగా పేరుందిన ఆయనకు తన క్లాస్మేట్ అయిన ప్రస్తుత నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి కి ఆయనకు. అత్యంత విడదీయరాని స్నేహ సంబంధాలు ఉన్నాయి.డాక్టర్ మురళీకృష్ణ కు చెందిన తల్లిదండ్రుల ఇరువురు కుటుంబీకులు కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగావ్యవహరిస్తున్నారు..అంతేకాకుండా డాక్టర్ కాపా మురళీకృష్ణ 2007 సంవత్సరం నుండి.లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెంబర్ స్థాయి నుండి... ఆయన సేవానిరతితో.సేవకార్యక్రమాలలో చురుగ్గాపాల్గొంటూ. సామాజిక సేవలో.తోటి వారికి సేవ చేసే విషయంలో చేతికి వెముక లేని చందంగా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ. లయన్స్ క్లబ్ లో అత్యున్నత అత్యుత్తమైన స్థానం గవర్నర్ గా ఎన్నికయ్యారు. మూడు జిల్లాల్లో గవర్నర్గాఉత్తమసేవలందించారు. ఖమ్మం నల్లగొండ జిల్లాలో అనేక పర్మినెంట్ ప్రాజెక్టులు ఆరు కోట్ల రూపాయలతో నిర్మించారు.విద్యా ఆరోగ్య సామాజిక సేవాకార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు తలలో నాలుక గా మెలుగుతూ సామాజిక సేవ తత్పురుడిగా ఖ్యాతి గణించారు.. ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహిస్తూ ఎన్నోవేల మంది పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు కంటిచూపులు ప్రసాదిస్తూ వారి కళ్ళల్లో కాంతి కిరణాలు నింపడంలో ఆయన విశేష పాత్ర పోషించారు.భర్త ఆశయంతో జత కలసి.సామాజిక సేవలో తాను సైతం అన్నట్లుగాడాక్టర్ కాపా మురళీకృష్ణ సతీమణి ప్రస్తుతం ఆరో వార్డు కౌన్సిలర్గా గెలుపొందారు.డాక్టర్ కాపా చంద్రకళ పేద కుటుంబంలో జన్మించి.పేద ప్రజలకు సేవ చేయాలనే మహా సంకల్పంతో. ప్రతిభావంతురాలిగా.డాక్టర్ విద్యను అభ్యసించి. కష్టపడి చదివి డాక్టర్ వృత్తిలో స్థిరపడ్డారు.స్త్రీల విభాగంలో వైరా పరిసర ప్రాంతంలో మొట్టమొదటి ఎం డి గా గుర్తింపు పొందారు 2006 లో ఇరువురు డాక్టర్ దంపతులు మురళీకృష్ణ హాస్పిటల్ పేరుతో హాస్పటల్ స్థాపించి నాటినుండి.18 వేల పైన కాన్పులు చేసిన ఏకైక మహిళ స్త్రీల ప్రసూతి నిపుణురాలుగా డాక్టర్ కాపా చంద్రకళ అనిరోచనీయమైన పేరు ప్రఖ్యాతులు ప్రజల నుంచి సొంతం చేసుకున్నారు.భర్త డాక్టర్ కాపా మురళీకృష్ణ చేస్తున్న సామాజిక సేవ కార్యక్రమాలు, ప్రజాసేవ తో.. తాను కూడా భర్త ఆశయంతో జత కలిసి వైద్య వృత్తి తో పాటు ప్రజాసేవ చేసుకునేందుకు రాజకీయ ఆరం గ్రేటం చేసి.భర్త అడుగుజాడలో నడుస్తూ.సేవ చేసుకునే మహాభాగ్యం కోసం ఎదురుచూస్తున్నారు.సామాజిక వర్గం, సామాజిక సేవ తదితర అంశాలను అధిష్టానం ప్రామాణికంగా తీసుకుంది.డాక్టర్ కాపా మురళీకృష్ణ సతీమణి డాక్టర్ కాపా చంద్రకళ వైరా మున్సిపల్ చైర్మన్గ గా అవకాశం వచ్చింది. సీల్డ్ కవర్లో కూడా ఆమె పేరు అధిష్టానం సమన్యాయం ప్రాతిపదికన నిర్ణయం తీసుకుంది. నిరంతరం ప్రజాసేవలో సామాజిక సేవ కార్యక్రమాల్లో... అవిశ్రాతంగా పాల్గొంటూ. సమాజాభివృద్ధిలో పేద బడుగు బలహీన వర్గాల.. ఆర్థిక అభివృద్ధిలో తన వంతు సహాయ సహకారాలు నిత్యం అందిస్తూ.కపటం లేని మనసుతో... నిస్వార్ధంగా పనిచేస్తున్న డాక్టర్ కాపా మురళీకృష్ణ సతీమణి డాక్టర్ కాపా చంద్రకళ చైర్మన్ గా ఆమెకు అవకాశం ఇస్తే.వైరా మున్సిపాలిటీ మెరుగ్గా అభివృద్ధి చెందుతుందని.అవినీతి లేని మున్సిపాలిటీ అభివృద్ధి కోసం డాక్టర్ కే అవకాశం ఇవ్వాలంటూ వైరా స్థానికుల నుంచి పెద్ద ఎత్తున. వారికి మద్దతు వ్యక్తం చేశారు. ఆ క్రమంలోనే చైర్మన్ పదవి ఆమెను స్వాగతించిందని ప్రజలు అనుకుంటున్నారు.

## వైరాను మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దే బాధ్యత నాదే.....

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

*వైరా టౌన్ ఫిబ్రవరి 16 (ప్రభాసవార్త)*

వైరా మున్సిపాలిటీని రాష్ట్రంలోనే అన్ని రంగాల్లో మోడల్ మున్సిపాలిటీగా తీర్చే బాధ్యత తనదని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వైరా మున్సిపాలిటీలో మొదటి మహిళా చైర్మన్ గా కాపా చంద్రకళ ఎన్నికైన వెంటనే వైరా ఎమ్మెల్యే రామదాసు నాయక్, కాంగ్రెస్ జిల్లా పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్,మాజీ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ తో కలిసి ఆమె మధిర వెళ్లారు.అక్కడ ఉప ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో మల్లు భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా భట్టి విక్రమార్క చంద్రకళకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అందుకు ప్రతిగా ఆమె ఉపముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీ అభివృద్ధి బాధ్యత నాదే నని స్పష్టం చేశారు. మున్సిపాలిటీ ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని తన నెరవేరుస్తానని చెప్పారు. వైరా మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీని గెలిపించిన ఓటర్లకు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం జిల్లాలో సామాజిక సేవా కార్యక్రమాలు విస్తృతంగా సేవలందిస్తున్న డాక్టర్ మురళికృష్ణ చంద్రకళ దంపతులను రాజకీయంగా కూడా రాణించాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ మురళీకృష్ణ, 20వ వార్డు కౌన్సిలర్ వుండ్రు వరలక్షి ్మ శ్యాంబాబు, నాలుగో వార్డ్ కౌన్సిలర్ నిమ్మతోట శ్రావణి, లగడపాటి ప్రభాకర్ రావు, లగడపాటి లక్ష్మీ ్మ రాజ్యం, శీలం చంద్రశేఖర్ రెడ్డి, వీరశెట్టి సీతారాములు పాల్గొన్నారు.






## అన్నదాతల సొమ్ము.. అక్రమార్కుల జేబులోనేనా..?

**ఐకేపీలో అక్రమాలకు అడ్డుకట్ట వేసేదెవరు...?**

**నిరక్ష్యపు నీడలో ఉన్నతాధికారులున్నారా..?**

**రెండేళ్లుగా జరుగుతున్న అవినీతికి చిక్కుముడి వీడేదెప్పుడు..?**

**ఆవేదనతో ప్రశ్నిస్తున్న రైతులు...**

*కొణిజర్ల ఫిబ్రవరి 16 ప్రభాత వార్త:*

ప్రభుత్వాలు ఎన్నెన్ని మారి, నూతన సంస్కనలతో ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు సృష్టించి ప్రజల అవసరాలు తీర్చేందుకు వారిని ప్రజలు ముందుకు తెచ్చి పటిష్ట ప్రజా ప్రభుత్వ వ్యవస్థను ఏర్పాటు చేసినా కూడా అందులో ఉన్న అధికారులు భాద్యతతో పనిచేస్తూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ అభివృద్ధికి బాటలు వేయాల్సిన్నా, కానీ అందులో కొందరు ప్రభుత్వోద్యోగులు, సిబ్బంది చేస్తున్న అక్రమాలతో , ఎంచక్కా ప్రజలని దోచుకొని జేబులు నింపుకుంటూ సమాజంలో దర్జాగా అవినీతి పబ్బం గడుపుతూ నేడూరేగుతున్న దుర్భర దుస్థితి దాపరించగా.. అదే అవినీతి ముసుగులో గత రెండు సంవత్సరాలుగా నేటికీ కొణిజర్ల మండలంలోని కొందరు ఐకేపీ అధికారులు, సిబ్బంది కుమ్మక్కై ఏకంగా అన్నదాతల పొట్ట కొట్టే అక్రమానికి వడికట్టినారు. ఐకేపీ ద్వారా నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో, కాటాలు వేసిన ధాన్యం బస్తాలను ట్రాక్టర్లద్వారా రైస్ మిల్లులకు దిగుమతి చేసిన దానికి సంబందించిన రైతులు, ట్రాక్టర్ యజమానులకు కిరాయి బాపతు ఇచ్చే ట్రక్కు షీట్స్ ఇవ్వకుండా ఐకేపీ సెంటర్ల అధికారులు సిబ్బంది తమ వద్దనే ఉంచుకొని, వాటి డబ్బులతో జేబుకు నింపుకుంటున్నారు. ఇట్టి అవినీతి తంతు మండలంలో రెండు సంవత్సరాలుగా ఎదేచ్ఛగా సాగుతున్నా గానీ సంబందించిన వారి పైఅధికారుల పర్యవేక్షణ లోపం ఏ స్థాయిలో ఉందో ఒక్కసారి ఓ కన్నేసి చూసి అర్ధం చేసుకోవచ్చు. ఇట్టి ఐకేపీ అధికారుల అవినీతి అక్రమాలపై ప్రజలు ఇచ్చిన వాస్తావ సాక్ష్యాలను గత మూడు రోజులుగా వార్త పత్రికలో కథనాలు రాస్తూ వెలుగులోకి తెస్తున్నా కూడా.. ఇట్టి అవినీతిపై ఉన్నతాధికారులు ద్రుష్టి సారించి, చెర్యలు తీసుకొని, అడ్డుకట్ట వేయాల్సిన వారే తమకు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తూ, ఒక్క అడుగు కూడా ముందుకు వేయకుండా,చెర్యలు తీసుకోకపోవడం వెనుక అంతర్యం ఎంటనేదానిపై బాధిత రైతులు ప్రశ్నిస్తూ.. వారు కూడా అవినీతి పరులు పక్షాన కొమ్ము కాస్తున్నారా అనే సందేహం వ్యక్తం చేస్తున్నారు.

**రైతు రెక్కల కష్టం దోచుకున్నారు.. రైతు శ్రీనివాసరావు**

నాది కొణిజర్ల మండలం చిన్నమునగాల గ్రామంలో సొంత వ్యవసాయ భూమిలో వరి వేసి, పండించిన దాన్యాన్ని ఐకేపీ ధాన్యం కేంద్రం ద్వారా ప్రభుత్వాని అమ్మడం జరిగింది, ఇట్టి వడ్ల బస్తాలకు సంబందించిన కిరాయి ట్రక్కు షీట్స్ నేటికి రెండు సంవత్సరాలుగా ఇవ్వకుండా ఐకేపీ అధికారులే ఉంచుకొని మొండి చేయి చూపిస్తున్నారని, అదేంటని అడిగితే ప్రభుత్వం మాకేం కమిషన్, ఇవ్వడం లేదు కాబట్టి ఉంచుకున్నామని చెప్తూ సమాధానం దాట వేస్తూ, రైతుల రెక్కల కష్టం దోచున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్య ఊర్లో ధాన్యం పండించిన రైతులందరిని తెలిపారు.

**ట్రక్కు షీట్స్ అడిగినా ఇవ్వలేదు.. రైతు మోహన్ రావు**

చిన్నమునగాలలో ఐకేపీ ద్వారా ధాన్యం ప్రభుత్వాని అమ్ముకొని, ట్రాక్టర్లో మిల్లుకి తరలించి ట్రక్కు షీట్స్ ఇవ్వాల్సి ఉందని అధికారులు, సిబ్బందిని ప్రశ్నించినా వారు ఇచ్చేది లేదని కఠినంగా చెప్పినారని వాపోయారు.

**కష్టపడి పండించినా అప్పులే మిగిలే..రైతు పాపగంటి కోటి**

మా నాన్న పొలంలో వరి పంట వేసి కష్టం చేసి మరీ పంట పండించినా కానీ అటు అధిక మందులు, కూలీల ఖర్చు అధికమై నష్టం వచ్చిన, ప్రభుత్వం ద్వారా అమ్మితే వారు కూడా తరుగు పేరుతో కోతపెట్టి, మిల్లుకు తొలినా గానీ ఐకేపీ సిబ్బంది కమిషన్ పేరుతో ట్రక్కు షీట్స్ ఉంచుకొన్నారని ఆవేదన వ్యక్తం చేసి ప్రభుత్వం ఆదుకోవాలి కోరినారు.ఏది ఏమైనా మండలంలో పలు గ్రామాల్లో జరిగిన ధాన్యం కొనుగోళ్లలో,బస్తాలు ట్రక్కు షీట్స్ కి సంబందించి ఐకేపీ అధికారులు చేసిన అక్రమాల వ్యవహారంపై,



తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరిపి, అవినీతిని నిగ్గు తేల్చి, బాద్యులపై చెర్యలు తీసుకొని, యధావిధిగా రైతులకు డబ్బులు చెల్లించే చూసి ఆదుకోవాలని మండల రైతులు కోరుతున్నారు.

# మున్సిపల్ చైర్మన్‌గా రెహనా బేగం.. వైస్ చైర్మన్‌గా సుమలత ప్రమాణం...

**- హాజరైన ఎమ్మెల్యే...**



**సత్తుపల్లి ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** సత్తుపల్లి మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక పూర్తి అవ్వటంతో పాలకవర్గం కొలువుతీరింది. మున్సిపాలిటీలో 23 వార్డులు గాను 17 వార్డులు అధికార కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకొని చైర్మన్ పీఠం దక్కించుకుంది. సత్తుపల్లి చైర్మన్ పీఠం జనరల్‌మహిళలకుకేటాయించటంతో 22వ వార్డు నుంచి గెలుపొందిన మైనార్టీ వర్గానికి చెందిన మహమ్మద్ రెహనా బేగం కమల్ పాషా కు చైర్ పర్సన్ పీఠం వరించింది. నాలుగో వార్డ్ కౌన్సిలర్ షేక్ మోలాలి, 21వ వార్డు మందపాటి ప్రభాకర్ రెడ్డి, లు చైర్ పర్సన్ను ప్రతిపాదించారు. మూడవ వార్డు నుంచి గెలుపొందిన బొంతు సుమలతకు వైస్ చైర్ పర్సన్ హోదా లభించింది. ఒకటో వార్డు చెందిన మట్ట ప్రసాదు, ఎనిమిదవ వార్డు బండారు శరత్చంద్ర లు వైస్ చైర్పర్సన్ గా సుమలతను ప్రతిపాదించారు. అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ తో కలిపి 17 మంది కౌన్సిలర్లను, బిఆర్ఎస్ కు చెందిన ఆరుగురు కౌన్సిలర్లను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ సమక్షంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ సోమవారం మున్సిపల్ కార్యాలయం మీటింగ్ హాల్లో ప్రతి ఒక్కరి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే నరసింహ, మేనేజర్ శ్రీనివాస్, ఏఈ సురేష్, టౌన్ ప్లానింగ్ కిరణ్, మున్సిపల్ సిబ్బంది హాజరయ్యారు.

**- ప్రమాణస్వీకారం చేసిన కౌన్సిలర్లు...**

ఒకటో వార్డు మట్ట ప్రసాద్ కాంగ్రెస్ రెండో వార్డ్ రాధికా బాబి బిఆర్ఎస్, మూడో వార్డు బొంతు సుమలత కాంగ్రెస్, నాలుగో వార్డ్ షేక్ మోలాలి కాంగ్రెస్, ఐదో వార్డు షేక్ అకీమ్ భాష కాంగ్రెస్, ఆరో వార్డు తోట సుజలా రాణి కాంగ్రెస్, ఏడవ వార్డు మహమ్మద్ నసీమా కాంగ్రెస్, ఎనిమిదో వార్డు బండారు శరత్చంద్ర కాంగ్రెస్, తొమ్మిదో వార్డు జగన్నాథం శ్రీను కాంగ్రెస్, పదో వార్డు మట్ట దేవజ్యోతి కాంగ్రెస్, 11వ వార్డు జాన్ మహమ్మద్ మిర్జా బిఆర్ఎస్, 12వ వార్డు జొన్నలగడ్డ లత బిఆర్ఎస్, 13వ వార్డు ఉప్పు నాగమణి కాంగ్రెస్, 14వ వార్డు కూసం పూడి మహేష్ బి ఆర్ ఎస్, 15వ వార్డు దూదిపాల రాంబాబు కాంగ్రెస్, 16వ వార్డు జొన్నలగడ్డ శ్రీనివాసరావు కాంగ్రెస్, 17వ వార్డు కొత్తూరు తులసి బిఆర్ఎస్, 18 వ వార్డు పరస మానస కాంగ్రెస్, 19వ వార్డు కర్నాటి విజయ కుమారి కాంగ్రెస్, 20వ వార్డు బెల్లంకొండ రాము బిఆర్ ఎస్, 21వ వార్డు మందపాటి ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్, 22వ వార్డు ఎండి రెహనా బేగం కాంగ్రెస్, 23వ వార్డు ఇరువాడ అపర్ణ లచే సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ప్రమాణ స్వీకారం చేయించారు.

**- చైర్మన్ గిరిఒకరు రెండు మరొకరు 3 సంవత్సరాలు...**

సత్తుపల్లి మున్సిపాలిటీ చైర్మన్ గిరి ప్రస్తు చైర్ పర్సన్ మహమ్మద్ రెహనా బేగం రెండు సంవత్సరాలు పాలన కొనసాగించే విధంగా, వైస్ చైర్పర్సన్ గా ఎంపికైన బొంతు సుమలత, అనంతరం మూడు సంవత్సరాలు చైర్ పర్సన్ పరిపాలన కొనసాగించే విధంగా ఇరువర్గాలు ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు అయ వర్గాల ద్వారా తెలిసింది.










# మీడియాపై ఆంక్షలు... ధర్నాకు దిగిన జర్నలిస్టులు...

**సత్తుపల్లి ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :**



సత్తుపల్లి మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్ పర్సన్, ఎన్నిక ప్రక్రియ సోమవారం కార్యాలయంలో నిర్వహించ తలపెట్టడంతో ప్రింట్, ఎలక్ట్రానిక్, జర్నలిస్టులకు అనుమతి లేదని ఆంక్షలు విధించడంతో జర్నలిస్టులు మూకుమ్మడిగా మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నాకు దిగారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదలా పనిచేసే ఫోర్త్ ఎస్టేట్ జర్నలిజాన్ని బంధించటం ప్రజాస్వామ్యాన్ని బంధించినట్లని ఐక్యమత్యంగా జర్నలిస్టుల నాయకులు అందరూ మున్సిపల్ కార్యాలయం ముందు నినాదాలు చేస్తూ ధర్నాకు దిగారు. కార్యాలయంలో ఏమి జరుగుతుందో ప్రజలకు తెలియజేసే సమాచార వ్యవస్థని నొక్కేస్తున్నారు ఈ విధానం జిల్లాలో ఏ మున్సిపాలిటీలో ఎక్కడా లేదని ఇక్కడ ఎందుకు ఈ ఆంక్షలు విధించారని జర్నలిస్టుల యూనియన్ నాయకుడు సైబుద్ధిన్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల ఆందోళన తెలుసుకున్న కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ అందరినీ కాదు నలుగురిని మాత్రమే లోనకి అనుమతిస్తామని చెప్పడంతో ఇస్తే అందరికీ అనుమతి ఇవ్వండి లేకపోతే ఎవరూ రామని అందరూ కార్యక్రమాన్ని బైకాట్ చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

# కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్‌గా ధరావత్ మోహన్ నాయక్

**- మున్సిపాలిటీ వైస్ చైర్మన్‌గా శీలం కోటేశ్వరి**

**కల్లూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:**



కల్లూరు మున్సిపాలిటీ నూతన చైర్మన్ గా హనుమ తండా కు చెందిన ధరావత్ మోహన్ నాయక్ సోమవారం జరిగిన మున్సిపల్ సమావేశంలో జరిగిన ఎన్నికలలో ఆయన మెజార్టీ సభ్యులతో విజయం సాధించారు. అదే విధంగా గోపాల దేవ బోయినపల్లి గ్రామానికి చెందిన శీలం కోటేశ్వరి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గా ఎన్నికయ్యారు. కౌన్సిలర్ల సమక్షంలో జరిగిన ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఎన్నికయ్యారు కౌన్సిలర్ల సమక్షంలో జరిగిన ఎన్నికల ప్రక్రియలో భాగంగా అధికారికంగా ఎన్నికల అధికారి రాజేశ్వరి ప్రకటించారు ఈ సందర్భంగా చైర్మన్ వైస్ చైర్మన్ లు మొదటిసారిగా మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరిస్తానని మోలిక వసతులు కల్పనలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తానని తెలిపారు తాగునీరు పారిశుధ్యం అంతర్గత రహదారుల అభివృద్ధి తదితర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారు తెలిపారు ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన వారిని శాలువాలతో సత్కరించారు పట్టణ ప్రజలు వారిని హర్షిస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రామ దుర్గా రెడ్డి మేనేజర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సాగునీరు అందక ఇబ్బంది పడుతున్నా రైతులు...

**- కాలువను పరిశీలించిన ఐబి జేఈ, సర్పంచ్...**

**సత్తుపల్లి ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :**



సత్తుపల్లి మండలం బేతుపల్లి చెరువు నుండి దిగువ ప్రాంతాల రైతులకు ప్రతి సీజన్లోకాలువ ద్వారా సాగునీరు అందిస్తున్నారు. ఇటీవల వేసిన దాల్వా వరి సాగుకు నీరు దిగువ ఆయకట్టు రైతుల పొలాలకు రాకపోయేటప్పుడికి నానా అవస్థలు పడుతున్నారు. బెతుపల్లి చెరువు నుండి కాలువ ద్వారా బేతపల్లి నారాయణపురం కృష్ణాపురం తుంబూరుతదితరగ్రామాలకు చెందిన రైతుల పొలాలకు ఈ నీరుప్రతిసీజనకుఅందుతుంది. ఈసారి బేతపల్లి సమీపంలో కోత మిషన్ వద్ద ప్రధాన రహదారి వద్ద తూరలతో ఏర్పాటు చేసిన కాలువ పెద్ద ఎత్తున ఇసుకమేట వేసి చెత్తాచెదారంతో ఉండటంతో దిగువ ప్రాంతాలకు ఎల్లకొండా నీరు పోటేసి బయట ప్రదేశానికి వృధాగా నీరు వెళుతుంది. గతంలో ఈ ప్రాంతంలో కాలువలో ఇసుక మేట వేసి నీళ్లు వెళ్లకుండా నిలవడంతో గ్రామ ప్రముఖులు ప్రస్తుత సర్పంచ్ దొడ్డ రాజేంద్రప్రసాద్ దగ్గరుండి శుభ్రం చేయించారు. మరలా ఈ సమస్య ఇప్పుడు ఏర్పడటంతో రైతులు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లి దిగువ ఆయకట్టు రైతులకు నీరు అందించాలని చెప్పటంతో సర్పంచ్ దొడ్డ రాజేంద్రప్రసాద్ సంబంధిత నీటిపారుదల శాఖ జేఈ మల్లికార్జున్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. మేట వేసి ఉన్న కాల్వ ప్రదేశాన్ని సోమవారం జేఈ మల్లికార్జున్ సర్పంచ్ దొడ్డ రాజేంద్రప్రసాదులు పరిశీలించి మేటవేసిన ప్రదేశాన్ని క్లియర్ చేసి దిగువ ప్రాంత రైతులకు సాగునీరు అందిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. నారాయణపురం సమీపంలో కాలువకు గండి పెట్టారని గండి ఉండటం వల్ల దిగు ప్రాంతాలకు నీరు వెళ్లలేదని గండి పూడ్చామని, బేతపల్లి సమీపంలో రహదారి వద్ద ఉన్న కాలువ దగ్గర కూడా జెసిబి సహాయంతో ఇసుక శుభ్రం చేయిస్తామని జేఈ మల్లికార్జున్ ప్రభాతవార్తకు తెలిపారు.

# బాధ్యత మరింతగా పెరిగింది...

**- నమ్మి ఓట్లు వేసిన అందరికి రుణపడి ఉంటా...**

**- నిస్వార్థ సేవ అందిస్తా: డిప్యూటీ మేయర్ లలితా కుమారి**

**కొత్తగూడెం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:**



డిప్యూటీ మేయర్గా తనపై మరింత బాధ్యత పెరిగిందని కొత్తగూడెం కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సిరిపురపు లలితా కుమారి అన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం జరిగింది కాంగ్రెస్ పార్టీ తరఫున డిప్యూటీ మేయర్ గా సిరిపురపు లలిత కుమారి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తనపై విశ్వాసంతో తనను గెలిపిస్తే అభివృద్ధి జరుగుతుంది అని నమ్మకంతో ప్రజలు ఓట్లు వేసి గెలిపించాలని ఎల్లప్పుడూ ముందుంటానని అన్నారు. ప్రభుత్వంతో మాట్లాడి కార్పొరేషన్ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# అభివృద్ధి పదంలో డివిజన్‌ను ముందుకు తీసుకెళ్తా

**– ఓట్లు వేసిన ప్రజలకు రుణపడి ఉంటా: శ్రీ లక్ష్మి ్మ**

**కొత్తగూడెం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:**



కార్పొరేషన్ పరిధిలోని 28వ డివిజన్ ప్రజలు ఆప్యాయంగా ఆదరించి ఓట్లు వేసి అఖండ మెజార్టీతో కార్పొరేటర్ గా గెలిపించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని 28వ డివిజన్ కార్పొరేటర్ జెల్లీ శ్రీలక్ష్మి ్మ అరుణ్ (హరి) అన్నారు. సోమవారం కొత్తగూడెం కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆమె కార్పొరేటర్ గా ప్రమాణ స్వీకారం చేసారు. ఓట్లు వేసిన డివిజన్ ప్రజలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. మంత్రుల ఆశీస్సులతో బరిలో నిలిచిన తనను ప్రతి ఒక్కరు తమ ఆడబిడ్డగా ఆదరించి ఓట్లు వేసి గెలిపించారని అన్నారు. డివిజన్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, తనపై నమ్మకంతో ఓట్లు వేసిన ప్రతి ఒక్కరికి తాను రుణపడి ఉంటానని, కార్పొరేషన్ పరిధిలోని 28వ డివిజన్ ను అభివృద్ధి పథంలో నడిపించి నంబర్ వన్ స్థానంలో నిలబెడతానని అన్నారు.

# కొలువుదీరిన ఏదులాపురం మున్సిపల్ కార్యవర్గం

## చైర్మన్‌గా పాకబత్తిని అనిత..

## వైఎస్ చైర్మన్‌గా తమ్మినేని నవీన్

*ఖమ్మం రూరల్, ప్రభాతవవార్త :*

నూతనంగా ఏర్పడిన ఏదులాపురం మున్సిపాలిటీకి నూతన పాలకవర్గం కొలువు దీరింది. తొలి చైర్మన్‌గా పొకబత్తిని అనిత.. వైఎస్ చైర్మన్‌గా తమ్మినేని నవీన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని కొన్ని గ్రామాలకు గత 15 ఏండ్ల నుంచి ఎన్నికలు లేకపోవడంతో తాజాగా జరిగిన మున్సిపల్ ఎన్నికలు రసవత్తరంగా జరిగాయి. ఎట్టకేలకు అధికార కాంగ్రెస్ పార్టీ ఏదులాపురం మున్సిపల్ పీఠాన్ని ధక్కించుకుంది. ఎర్రజెండాకు కంచుకోటగా ఉన్న ఏదులాపురం, పెద్దతండా తదితర గ్రామాల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేసి నూతన శకాన్ని ఆవిష్కరించాయి. నూతనంగా ఏర్పడిన ఏదులాపురం మున్సిపాలిటీలో 32 వార్డులకు గాను ఈ నెల 11న ఎన్నికలు నిర్వహించి 13న ఫలితాలను ఎన్నికల అధికారులు వెల్లడించారు. ఈ ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ 24 వార్డులు గెలుచుకుని సింగిల్ లార్జెస్ట్ పార్టీగా అవతరించింది. సీపీఐ 3, సీపీఎం2, బీఆర్ఎస్2, ఇండిపెండెంట్-1 స్థానాలను దక్కించుకున్నారు. సోమవారం చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక, కౌన్సిలర్ల ప్రమాణస్వీకారం తంతు ఎన్నికల అబ్జర్వర్, జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి సమక్షంలో రూరల్ ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించారు. చైర్మన్ గా 23వ వార్డు నుంచి ఎన్నికైన పాకబత్తిని అనిత నామినేషన్ వేయగా 25వ వార్డు కౌన్సిలర్ కడవ నవీన్ ప్రతిపాధించారు. వైస్ చైర్మన్ గా 14వ వార్డు కౌన్సిలర్ తమ్మినేని నవీన్ నామినేషన్ వేయగా 13వ వార్డు కౌన్సిలర్ బైరు కోటేశ్వర్రావు ప్రతిపాధించారు. చైర్మన్, వైస్ చైర్మన్లకు సింగిల్ నామినేషన్లు రావడంతో వీరి ఎన్నికను ఎకగ్రీవమైనట్లు అబ్జర్వర్ శ్రీనివాసరెడ్డి ప్రకటించి, వారితో అబ్జర్వర్ ప్రమాణస్వీకారం చేయించారు. కాగా మిగిలిన 30 మంది అభ్యర్థులు వార్డు కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం చేశారు. మొన్నటి వరకు మిత్రపక్షంగా ఉండి మున్సిపల్ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసి మూడు సీట్లు సాధించిన సీపీఐ పార్టీ కౌన్సిలర్లు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికకు వారి మద్ధతును ప్రకటించారు.

**వైస్ చైర్మన్ ఎన్నికను బహిష్కరించిన బీఆర్ఎస్, సీపీఎం కౌన్సిలర్లు..**




సీపీఎం నుంచి ఇద్దరు, బీఆర్ఎస్ నుండి ఎన్నికైన నలుగురు కౌన్సిలర్లు ఎంపీడీవో సమావేశపు హాల్లో ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం చైర్మన్ ఎన్నిక జరగగానే వైస్ చైర్మన్ ఎన్నిక సమయంలో బీఆర్ఎస్, సీపీఎం కౌన్సిలర్లు ఎన్నికను బహిష్కరించి సమావేశపు హాల్ నుంచి బయటకు వెళ్లారు. చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికకు సీపీఐ మద్దతు ఉంటుందని సీపీఐ కౌన్సిలర్లు దండి రంగారావు, మామిళ్ల శ్రీనాథ్ రెడ్డి, దండి శ్రీజలు అన్నారు. రాష్ట్ర స్థాయిలో ఉన్న మైత్రిని కొనసాగించేందుకు తమ మద్దతును ప్రకటిస్తున్నట్లు సీపీఐ కౌన్సిలర్ దండి రంగారావు మీడియాకు తెలిపారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్ పాకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్లకు వారు శుభాకాంక్షలు తెలిపి మద్దతు ప్రకటించారు.



**శుభాకాంక్షల వెల్లువ..**

నూతన చైర్మన్ అనిత, వైస్ చైర్మన్ నవీన్, మిగిలిన కౌన్సిలర్లకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబూర దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు, అభిమానులు స్వీట్లు పంచుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.




## రోడ్డు వేశారు స్తంబాలు మరిచారు.

### రోడ్డు మధ్యలో స్తంభం,రాజారం గ్రామంలో విచిత్రం.

*తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 16(ప్రభాత వార్త)*

తిరుమలయపాలెం మండలం రాజారం గ్రామంలో గత ప్రభుత్వ హయాంలో ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన (పీ.ఎం.జీ.ఎస్.వై) క్రింద



బోడియా తండ నుండి జూపెడ గ్రామానికి మంజూరైన రోడ్డు పనులు 90!! శాతం వరకు పూర్తియి, రాజారం గ్రామంలో పెండింగ్ లో వుంది. దానిని ఇటీవల ప్రారంభించారు. ఐతే రోడ్డుకు అడ్డుగా ఉన్న కొన్ని గోడలు/అరుగులు కూలగొట్టారు. కానీ రోడ్డుకు అడ్డుగా మధ్యలో వున్న కరెంటు స్టాంబాలను తీయకుండా రోడ్డును నిర్మిస్తున్నారు. స్తంభాలను పక్కకు జరపకుండా రోడ్డును నిర్మిస్తే భవిష్యత్తులో స్తంభాలను తొలగించాల్సి వచ్చినప్పుడు రోడ్డు దెబ్బతినే అవకాశం ఉందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే గ్రామ సర్పంచ్ మరియు విద్యుత్ అధికారులు స్పందించి కరెంటు స్తంభాలను పక్కకు జరిపి రోడ్డు నిర్మాణం చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలి

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:*

గ్రామాభివృద్ధిలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని అమ్మగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ పొట్ట లక్షి ్మ వెల్లడించారు. సోమవారం అమ్మగూడెం గ్రామం నందు సీసీ రోడ్ల నిర్మాణాకి ఆమె శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పొట్ట లక్షి ్మ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం పాలకవర్గం శక్తి వంచన లేకుండా కృషి చేయనున్నట్లు చెప్పారు. ఇందుకు అధికారులతో పాటు గ్రామం లోని ప్రతి ఒక్కరూ రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధి కోసం సహకరించాలని కోరారు. పంచాయతీని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు [illegible] రూపొందించనున్నట్లు తెలిపారు. మండలం లోనే అమ్మగూడెం గ్రామంను ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మగూడెం గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ వేణు, వార్డు సభ్యులు భవాని, కళ్యాణి, గ్రామ పెద్దలు పొట్ట చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, సత్యం. అడపాల రవీందర్, సురేష్, రమణ తదితరులు పాల్గొన్నారు.



## ధ్యానం చేయడంలో ఆలోచనలో స్వస్థచల్లా శ్రీనివాసరావు

*కారేపల్లి ఫిబ్రవరి16 ప్రభాతవార్త*

ప్రతి ఒక్కరూ ఉదయం ధ్యానం చేయడంలో తమ ఆలోచనలలో స్వస్థత చేకూరుతుందని పత్రీజీ సేవాదళ్ అధ్యక్షుడు చల్ల శ్రీనివాసరావు అన్నారు సింగరేణి మండలంకస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం, జూనియర్



కళాశాలలో సోమవారం ఉదయం ధ్యాన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థినులకు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు పత్రీజీ సేవాదళ్ అధ్యక్షుడు చల్లా శ్రీనివాసరావు కళాశాల ప్రిన్సిపల్ ఝాన్సీ సౌజన్య మాట్లాడుతూ విద్యార్థులలో ఒత్తిడి తగ్గి చదువుపై దృష్టి కేంద్రీకరించగలరని తెలిపారు. ప్రతిరోజూ కొంతసేపు ధ్యానం అలవాటు చేసుకుంటే వ్యక్తిత్వ వికాసానికి దోహదపడుతుందని వివరించారు. ఇలాంటి ఆధ్యాత్మిక, ప్రేరణాత్మక కార్యక్రమాలు విద్యార్థుల్లో సానుకూల మార్పులకు దారితీస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మండల అధ్యక్షురాలు ముక్క స్వరాజ్యలక్షి ్మ, కే శ్రీలక్షి ్మ , బుజ్జమ్మ ,పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్న పాల్గొన్నారు

## సామాజిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మికంగా సందర్శించిన కార్యకల్ప బృందం

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి సామాజిక ఆరోగ్య కేంద్రంను సోమవారం కాయకల్ప బృందం ఆకస్మికంగా సందర్శించింది.కాయకల్ప ఇంటర్నల్ అసిస్టెంట్ డాక్టర్ ముక్కంటేశ్వరరావు ఆధ్వర్యంలో బృందంహాస్పిటల్ మొత్తం కలియతిరిగి చూశారు. హాస్పిటల్ లోని పరిసరాలను పరిశీలించారు. రికార్డులను తనీఖీ చేశారు. రోగులకు అందుతున్న ఆహారం నాణ్యతను పరిశీలించారు. రోగుల వద్దకు వెళ్లి వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. మందుల పంపిణీ



ఎన్ని రకాల మందులు ఉన్నాయి. ఎంత మందికి అందిస్తున్నారు. ప్రతీ రోజు ఓపీ ఎంత ఉంటుంది. రోగులకు అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ లో పారిశుద్ధంను, పరిసరాలు తిరిగి పరిశీలించారు. అనంతరం, వైద్యాధికారులతో వారు ప్రత్యేక సమావేశంను నిర్వహించారు. కాయకల్పకు అవసరమైన సౌకర్యాలు గురించి చర్చించారు. వెద్య సేవల పట్ల వారు సంతృప్తిని వ్యక్తం చేసినట్లు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి సిహెచ్ సి వైద్యాధికారులు డాక్టర్ మంగళ, డాక్టర్.కే.రాజేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ జండా ప్రజా సమస్యల ఎజెండా

### బి ఆర్ ఎస్ కూటమి ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం...

*వైరా టౌన్ ఫిబ్రవరి 16 (ప్రభాసవార్త)*

బిఆర్ఎస్ జెండా ప్రజా సమస్యల ఎజెండా అని బిఆర్ఎస్ కూటమి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందని మండల అధ్యక్షులు వెంకటేశ్వరరావు, సిపిఎం రైతు సంఘంజిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు,వైరా నియోజకవర్గ నాయకులు లకావతగిరి బాబు అన్నారు.. సోమవారం వైరా మునిసిపల్ కౌన్సిల్ ఎన్నిక అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ, టిఆర్ఎస్ వామపక్ష కూటమి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందని తమపై నమ్మకం ఉంచి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి



కృతజ్ఞతలు తెలిపారు. వైరా మున్సిపాలిటీ అభివృద్ధికి తమ వంతు సహకారనందిస్తామని వైరాలోని పలు సమస్యలపై ప్రజాగలం వినిపిస్తామని అన్నారు. ప్రజా సమస్యలే తమ ఏజెండాని వీటిపై ప్రశ్నించేందుకు కూటమి సభ్యులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అనంతరం నూతనంగా ఏర్పడిన పాలకవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సురేష్, సీనియర్ నాయకులు కట్టా కృష్ణార్జునరావ్, వనమా విశ్వేశ్వరరావు, వార్డు కౌన్సిలర్ లు కట్టా స్వరూప రాణి, తిరుపతి శివకుమారి, మాదిరేని సునీత, చిలక చిన్న కోటయ్య, దొంత బోయిన వెంకటేశ్వర్లు, కిన్నెర కృష్ణ, నల్లమోతు శైలజ తదితరులు పాల్గొన్నారు.

# జూపల్లి ఎన్నిక ఏకగ్రీవం

## మొదటి పేజీ తరువాయి..



జూపల్లి రమేష్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ రెండు పదవులకూ పోటీ నామినేషన్ లేకపోవడంతో అబ్జర్వర్ వీరిద్దరి ఎంపికనీ వెంటనే ప్రకటించేశారు. వీరితోపాటే తత్తిమా 15మంది కాంగ్రెస్ కౌన్సిలర్లు, అలానే బిఆర్ఎస్ నుంచి ఎన్నికైన కొల్లి రవికిరణ్, భూక్యా ఉదయజ్యోతిలు, మరో ఇద్దరు ఇండిపెండెంట్లు కూడా ప్రమాణస్వీకారం చేశారు. ఈ వేడుకని చూసేందుకు నియోజకవర్గం నలుమూలలనుంచీ పెద్దఎత్తున అభిమానులు హాజరవ్వడంతో అశ్వారావుపేట కోలాహలంగా మారింది. శాసనసభ్యులు జారె ఆదినారాయణ విప్‌గా వ్యవహరించారు.








































# ఎడ్ల బండి..ఒకనాడు రైతు బతుకు బండి

**యాంత్రీకరణ చక్రాల కింద నలిగిపోతున్న..రైతు రథం.**

**ఎడ్ల బండికి ఆదరణ కరువు..**

**ప్రతి పనికి ట్రాక్టర్లే దిక్కు..**

**ఉపాధి కోల్పోతున్న వడ్రంగులు..కుమ్మర్లు.**

**కూలీల రవాణాకు ట్రాలీ ఆటోలు..ట్రాక్టర్లు.**

**ఎడ్ల బండి కోల్పోతున్న వైనంపై ప్రభాత వార్త ప్రత్యేక కథనం.**

*ఏన్కూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :*

బండి చక్రాలు విరిగి మూలనపడ్డాయి..సట్టాలు సడుగులిరిగి నేలపై వాలాయి..ఎడ్ల బండ్లు చరిత్రకు ఆనవాళ్లుగా మిగిలాయి.ఒకప్పుడు పల్లెకు వెళ్తే కలప ఎడ్ల బండ్లు..ఊరినిండా కనిపించేవి.వాటిపై నాగళ్లు..ఎరువుల బస్తాలు.. నారు కట్టలు.. వంట చెరుకు తరలిస్తూ కనిపించే వాళ్లు..ఒకప్పుడు ఎడ్ల బం డి ఇంటి ముందు ఉంటే ఆ ఇంటికే కళ వచ్చేది.ఎడ్ల బండి ఆగమై పోతోంది.. ఆధునిక యాంత్రీ కరణ చక్రాల కింద నలిగి పోతుంది.రైతు రథములా బాసి ల్లిన ఎడ్ల బండి కనుమరుగవుతోంది.ఇలాగే వ దిలేస్తే ఎంత వెతికినా కానరా ని పరిస్థితికి చేరుకునే ప్రమాదము పొంచి ఉంది.సీల జాడలేదు..ముల్లు కర్ర మూలన పడింది..ఇరుసు విరిగింది..పయ్యలు బుక్కలు అయ్యాయి..దుత్త లు మాయమయ్యాయి..పండుగొచ్చినా..పబ్బం వచ్చినా..ఊరికైనా..చెరువుకైనా..పంట పొలాని కైనా..జాతరకైనా..ఎటు వెళ్లాలన్నా రైతుకు వెన్నుదన్ను గా నిలిచింది ఎడ్ల బండి..ప్రసవం వేళ అంబులె న్స్ లా గెలిచింది ఎడ్ల బండి. శుభ కార్యాలకు వాహనములా రైతులకు తోడుగా ఉండే ఎడ్లబండి కోల్పోతు న్న వైనం పై ప్రభాత వార్త ప్రత్యేక కథనం..యాంత్రీకరణ వేగంతో ఎడ్ల బండి గల్లంతయింది.ట్రాలీ ఆటోలు..ట్రాక్టర్ల స్పీడ్ కు ఎడ్ల బండి చరిత్ర పుటల్లో జ్ఞాపకములా నిలిచిపోనుంది.రైతుకు రథంలా వెలిగి..ప్రభావం కోల్పోతుంది.గ్రామాలలో రెండు..మూడు ఎకరాలకు పైగావ్య వసాయ భూమి ఉన్న ప్రతి ఇంట్లో ఎడ్ల బండి ఉండేది.పంట పొలాలకు ఎరు వులు తీసుకువెళ్లాలన్నా..కూలీలను పనులకు తీసుకువెళ్లాలన్నా..ఎడ్ల బం డి పైనే వెళ్లేవారు.ఆరుగాలం శ్రమించి పండించిన పంటలను రైతు ఇంటికి క్షే మంగా ఎడ్ల బండి పైనే తరలించేవారు.ధాన్యం..మిర్చి..మొక్కజొన్న..తదిత ర ఏ పంటనైనా ఎడ్ల బండ్ల లోనే తరలించేవారు.పంటలను ఇంటికి తీసుకువె ళ్లేందుకు..మార్కెట్లో విక్రయించేందుకు కూడా రైతులు ఎడ్ల బండి పైనే ఆధార పడేవారు.తమ పంటలే కాకుండా ఎడ్ల బండిని ఆధారం చేసుకుని రైతు వ్యా పారము చేసుకునేవారు.ఇతర రైతులకు ఎడ్ల బండిని పంపించి అద్దె తీసుకునేవారు.ఎడ్ల బండిపై మొరం..ఇసుకతో పాటు గృహ నిర్మాణానికి అవసరమైన ఎర్రబండ..బేస్ మెంట్ రాళ్లను..తీసుకువెళ్లి విక్రయించుకునేవారు.చెరువులో నుంచి పూడిక మట్టి..ఇళ్ల నుంచి పెండ దిబ్బలను తీసుకువెళ్లి పంట చేలల్లో చల్లేవారు.వ్యవసాయంతో పాటు..అద్దెతో మరింత ఆదాయము రైతులకు సమకూరేది.ఇలాంటి వాటితో రైతులకు ఏడాదంతా పనులు లభించేవి.

**శుభ కార్యాలు వస్తే ఎడ్లబండ్లకు ముస్తాబు..**

ఎడ్ల బండ్లు వ్యవసాయ సంబంధమైన పనులకే కాకుండా ప్రయాణాలకు కూ డా ఎంతో ఉపయోగపడేవి.ఒకప్పుడు ఒక గ్రామం నుంచి..మరొక గ్రామానికి వెళ్లాలంటే..రహదారులు సక్రమంగా ఉండే కావు.ప్రస్తుతం నడుస్తున్న ఆర్టీసీ బస్సులు గ్రామాలకు నడిచేవి కాదు.ఈ క్రమంలో ఎడ్ల బండ్లే రైతులకు ఆధా రంగా ఉండేవి.పెళ్లిళ్లకు..ఇతర శుభకార్యాలకు ఎడ్లబండ్లను అందంగా ము స్తాబు చేసుకుని వెళ్లేవారు.అంతే కాకుండా బంధువులు ఇంటికి వచ్చినా బం ధువులను పంపించినా ఎడ్ల బండిని ఉపయోగించుకునేవారు.ఇలా ప్రయాణ సాధనంగా కూడా రైతులకు ఎడ్లబండ్లే ఉపయోగపడేవి.మరోవైపు ఆపదలో ఎడ్ల బండి అంబులెన్స్ లా సేవలందించేది.గ్రామాలలో ప్రసవ సమయంలో ఎ డ్ల బండి ద్వారానే ఆసుపత్రులకు తరలించేవారు.పాము కాటుకు గురైనా..అ నుకోని ప్రమాదం జరిగినా రాత్రి..పగలు అనే తేడా లేకుండా ఎడ్ల బండి పైనే వైద్యం అందించేందుకు తరలించేవారు.ఇలా ఎడ్ల బండి రైతులకు..బతుకు బండిగా మారింది.

**బండి వెనక బండి కట్టి..**

జాతరకు ఎడ్ల బండి ఓ ప్రత్యేక ఆకర్షణగా ఉండేది.జాతరొచ్చినా..ఇతరత్రా ఉత్స వాలు వచ్చినా..శ్రీ సీతారాముల స్వామి వారి కళ్యాణం జరిగినా..ఎడ్ల బండే కనిపించేది.గ్రామాల ప్రజలు..పల్లెల్లో నుంచి ఎడ్ల బండ్ల ద్వారానే జాత రకు చేరుకునేవారు.జాతరకు వెళ్లే ముందు ఎడ్లను..బండిని శుభ్రంగా చేసి ప సువు..కుంకుమలతో అందంగా అలంకరించేవారు.ఇప్పటికీ అక్కడక్కడ జా తరలలో ఎడ్ల బండ్లు కనిపిస్తున్నాయి.

**ట్రాక్టర్లు..ట్రాలీ ఆటోల రాకతో..**

రైతులకు వెన్నుదన్నుగా నిలుస్తున్న ఎడ్ల బండికి యాంత్రీకరణలతో నీలి మే ఘాలు కమ్ముకున్నాయి.ఆధునిక సాంకేతిక చక్రాల కింద..ఎడ్ల బండి నలిగి పోతోంది..ట్రాలీ ఆటోలు..ఆటోలు..ట్రాక్టర్ల రాకతో క్రమ క్రమంగా ఇవి కనుమ రుగయ్యే పరిస్థితి నెలకొంది.ట్రాక్టర్ల ద్వారా వ్యవసాయ దుక్కులు..దున్నడం తో పాటు పంట పొలాల నుంచి పంటను ఇళ్లకు..మార్కెట్ కు తరలిస్తుండ డం ప్రారంభించారు.వివిధ ప్రాంతాలకు ఆటోల ద్వారా ప్రయాణం పెరిగిపో యింది.ఫలితంగా రైతులకు అదనపు ఆదాయం తగ్గిపోయి..అనవసరపు ఖ ర్చులు పెరిగి పోయాయి.

**కుమ్మరి..వడ్రంగులకు దూరమైన ఉపాధి.**

గ్రామాలలో ఎడ్ల బండిపై రైతులే కాకుండా..కుమ్మరి..వడ్రంగులు ఆధారపడి బతికేవారు.ఎడ్ల బండి తయారు చేసేందుకు..వడ్రంగులు చెమటోడ్చేవారు. వివిధ రకాల కర్రలను సమీకరించి చక్రాలతో పాటు ఎడ్ల బండికి కావలసిన సామాగ్రి తయారు చేసేవారు.బండి చక్రాలకు కావలసిన ఇనుము చక్రాల స మీకరించేందుకు కుమ్మరులు శ్రమించే వారు.కర్ర చక్రాలు రోడ్డు మీద తిరుగు తుంటే త్వరగా..అరగకుండా ఉండేందుకు కర్ర చక్రాలకు చుట్టుగా..ఇనుప చ క్రాలు తయారు చేసేవారు.వీటితో పాటు..సీలల చక్రాలు..ఊడి పోకుండా ఇ రుసుకు బిగించేవారు.దీంతో కుమ్మరి వారికి ఉపాధి దొరికేది.ప్రస్తుతం ఎడ్ల బండి తయారీ లేకపోవడంతో వడ్రంగి..కమ్మరి వారికి ఉపాధి కరువైంది.



## దాతల సహకారంతో చేపట్టిన అభివృద్ధి పనులు

**అభినందించిన ట్రస్ట్ చైర్మన్ పరస పట్టాభిరామారావు.**

*కారేపల్లి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త*

రామలింగేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో అంతర్ పనులకు సంబంధించి దాతల సహకారంతో పలు నిర్మాణ పనులు పూర్తి చేశామని పరస ట్రస్ట్ చైర్మన్ పట్టాభి రామారావు అన్నారు గుడి అంతర్నిర్మానం కొరకు దాత లు చేసిన సహాయ సహకారాలు మరువ లేనివని ఆలయ ధర్మకర్త పరసా పట్టాభిరామారావు అన్నారు. సింగరేణి మండల గేటుగారేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో సోమవారం మాట్లాడుతూ గేట్ కారేపల్లి శివాలయము ఎంతో పురాతనమైనది అభివృద్ధి కోసం పలువురు దాతలు ముందుకు వచ్చి చేసిన ఆర్థిక సహాయం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. భక్తితో భక్తులు ఆలయ ప్రాంగణంలో కళ్యాణ మండపం నిర్మాణం కొరకు గోవింద్ రాల గ్రామానికి చెందిన బాసూనాయక్ 2 లక్షలు రూపాయలను, ఆలయ ప్రాంగణంలో నాపరాళ్ల ఏర్పాటుకు మాలోతు కిషన్ లక్ష రూపాయలు, గుడి అంతరాలయంలో గ్రానైట్ రాళ్ల ఏర్పాటుకు జనార్ధన్, పరస సనత్ కుమార్ 40,000లు, ధ్వజ స్తంభం మెరుగుల కొరకు రేవూరి మానవ సీత (ఎన్నారై) వరంగల్ నివాసి 18,600 రూపాయలను వితరణ అందించినట్లు తెలిపారు. వారు చేసిన వితరణతో దేవాలయ పరిసరాలను అంతరాలను ఎంతో సుందరంగా తయారు చేయడం జరిగిందన్నారు. భక్తులు ఆకర్షితులై స్వామివారికి మొ క్కులు చెల్లించుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వితరణ చేసిన దాతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈసం ఎల్లయ్య, పరస సనత్ కుమార్, ఆలయ పూజారి వలివేటి సురేందర్ శర్మ, గ్రామస్తులు సాయిని తిరుపతయ్య, సాయిని నరసింహారావు, నూకల నాగేశ్వరరావు, ఆలయ సిబ్బంది పర్స సాయి, కృష్ణ గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అందరూ ఐక్యతతో కలిసి ఉండాలి ప్రజా సంక్షేమమే లక్ష్యం

**పాస్టర్ బాలకృష్ణ**

*కారేపల్లి ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*

ప్రజలందరూ ఐక్యతతో కలిసి ఉండాలని సేవకులు ప్రజా సంక్షేమం లక్ష ్యంగా పనిచేయాలని పాస్టర్ బాలకృష్ణ అన్నారు. సింగరేణి మండల సేవకుల సమావేశం బెతస్థా ప్రార్థన మందిరం బీసీ కాలనీ నందు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈరోజు ముఖ్య ప్రసంగికులు



బాలకృష్ణ సేవకుల ఉద్దేశించి మాట్లాడుతూ లోకము లో మనము ఎలాగ నడవాలి మనం ఎలా ప్రవర్తించాలి అనేది తెలుసుకోవాలన్నారు. సేవకులు అంటే ఏంటి సేవ చేసే భావము కలిగి ఇతరుల ను గౌరవిస్తూ నడవాలని సూచించారు. ప్రజలందరి కొరకు ప్రార్థన చేయాలని దేశం మొత్తం క్షేమంగా ఉండాలని మనమందరము కుల మత భేదములు లేకుండా పెద్ద చిన్న అందరూ ప్రేమ కలిగి ఐక్యత కలిగి ఉండాలని తెలిపారు. ఏసుప్రభు చూపించిన ప్రేమ త్యాగం అమూల్యమైన రక్తము మన అందరి కొరకు చిందించాడని తెలిపారు. మనలను రక్తం ఇచ్చి కొనుక్కున్నాడు ఇలాంటి దేవుని కలిగి ఉన్నామంటే మన ప్రభు సూచించిన బాటలో నడుస్తూ ఇతరులకి సహాయ సహకారాలు అందిద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపకులు తన్నీరు మధుసూదన్ రావు కారేపల్లి మండల అధ్యక్షులు ప్రేమ్ సాగర్ కారేపల్లి మండల సెక్రెటరీ విలియం కేరి గౌరవ అధ్యక్షులు బాబురావు సుగుణ ప్రసాద్ బల్లెం సాల్మన్ రాజ్ శ్యాంసుందర్ ఉపేందర్ జాషువా లివిస్టన్ బాబురావు భక్త సింగ్ రాజు మోషే స్టీఫెన్ పాల్ సుదర్శన్ జకరయ్య త్యాగరాజ్ రిపోర్టర్ జాషువా పాల్గొన్నారు.

## సేవాలాల్ గుడి కి స్థలం కేటాయించండి

**ఆశయాల సాధనకు కృషి చేయాలికే లోతు రాములు**

*కారేపల్లి ఫిబ్రవరి 16ప్రభాతవార్త*

మండల కేంద్రమైన కారేపల్లి గ్రామంలో సేవాలాల్ గుడి నిర్మాణానికి ప్రభుత్వ స్థలం కేటాయించేలా సహకరించాలనిలంబాడి సంక్షేమ సంస్కృతి పరిరక్షణ సమితి, సింగరేణి మండలం నాయకులు కే లోతు రాములు అధికారులకు ప్రజా ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు.మండల కేంద్రమైన కారేపల్లి గ్రామంలో సోమవారం సంత్ సేవాలాల్ 287వ జయంతి వేడుకలు కే లోతు రాములు ఆధ్వర్యంలో తన ఇంటి వద్ద భోగి బండార్ కార్యక్రమం నిర్వహించారు. సేవాలాల్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు అనంతరం జరిగిన సభలో కే లోతు రాములు మాట్లాడుతూసంత్ సేవాలాల్ మహారాజ్ కేవలం గిరిజనుల ఆరాధ్య దైవం మాత్రమే కాదని, అందరికీ ఆరాధ్యుడేనన్నారు. గిరిజనులకు దశదిశను చూపి, హైందవ ధర్మం గొప్పతనం, విశిష్టతలను తెలియజేయడానికే సేవాలాల్ మహారాజ్ జన్మించినట్లు చరిత్రకారులు చెబుతారని పేర్కొన్నారు.బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్దాంతానికి పునాదులు వేశారని.. తద్వారా శ్రీసంత్ సేవాలాల్ ఇతర కులాల వారికి కూడా ఆదర్శ మూర్తిగా నిలిచారని పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ మన సంస్కృతి, సాంప్రదాయాలు కాపాడుకోవాలని సూచించారు. గిరిజనుల అభివృద్ధి, సంస్కృతి, సాంప్రదాయాలను గౌరవించాలన్నారు.ప్రతి ఒక్కరూ సేవాలాల్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ సమాజ ఉన్నతికి సహకరించాలని కోరారు. గత పది సంవత్సరాలుగా మండల కేంద్రంలో గుడి ఏర్పాటుకు స్థలం కోసం ప్రయత్నిస్తున్న ఇప్పటివరకు ఎలాంటి పురోగతి కనపడలేదన్నారు. అందరూ గిరిజన ప్రజా ప్రతినిధి లే ఉన్న ఫలితం కనబడటం లేదన్నారు. కారేపల్లి సర్పంచ్ టోనీ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రభుత్వ స్థలం కేటాయించేలా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మహిళలు సర్పంచుకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి ఎస్సై బైరు గోపి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బి శ్రీనివాసరావు కాంగ్రెస్ నాయకులు అడ్డగోడ ఐలయ్య భాగ్యనగర్ తండా సర్పంచ్ హీరాలాల్ ధరావత్ బీముడు భానోత్ శంకర్ దేవ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# వైరా మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవాసం....

## 7 ఓట్ల తేడాతో గెలుపు

*వైరా టౌన్ ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త)*

వైరా మున్సిపాలిటీ చైర్మన్ గా 6వ వార్డు కౌన్సిలర్ కాపా చంద్రకళ, వైస్ చైర్మన్ గా 9వ వార్డు కౌన్సిలర్ కట్ల సంతోష్ ఎన్నికయ్యారు. వైరాలోని మున్సిపాలిటీ కార్యాలయం లో ఉన్న సమావేశ మందిరంలో సోమవారం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం మహోత్సవం, చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలను నిర్వహించారు. ముందుగా ఎన్నికల అధికారి అయిన ఖమ్మం ఆర్డీవో గరిడే నరసింహారావు కౌన్సిలర్లు ఉంద్రు వరలక్ష్మి ్మ, కట్ల సంతోష్, కట్టా స్వరూపరాణి, కాపా చంద్రకళ, కిన్నెర కృష్ణ, గోరింట్ల శ్రీదేవి, చింతనప్పు సులోచన, చిలక చిన్న కోటయ్య, తిరుపతి శివకుమారి, దొంతబోయిన వెంకటేశ్వర్లు, దీరావత్ వెంకటేశ్వర్లు, నల్లమోతు శైలజ, నిమ్మతోట శ్రావణి, పణితి సైదులు, బత్తుల సుమతి, బొర్రా ఉమాదేవి, మాదినేని సునీత, మోరు శ్రీకాంత్, రాచబంటి బలరామయ్య, ముళ్ళపాటి విజయలక్ష్మి ్మ వరుస క్రమంలో ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ప్రమాణ స్వీకారం అనంతరం మధ్యాహ్నం 12:30 గంటలకు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికను నిర్వహించారు.వైరా మున్సిపాలిటీ చైర్మన్ గా ప్రముఖ గైనకాలజిస్ట్, 6వ వార్డు కౌన్సిలర్ కాపా చంద్రకళ, వైస్ చైర్మన్ గా కట్ల సంతోష్ 7 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. చంద్రకళ 5వ వార్డు కౌన్సిలర్ కట్టా స్వరూప రాణి పై చైర్మన్ గా గెలుపొందారు. అదేవిధంగా కట్ల సంతోష్ 10వ వార్డు కౌన్సిలర్ కిన్నెర కృష్ణపై విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి చైర్మన్ అభ్యర్థిగా కాపా చంద్రకళను 4వ వార్డు కౌన్సిలర్ నిమ్మతోట శ్రావణి ప్రతిపాదించగా, 20వ వార్డు కౌన్సిలర్ ఉంద్రు వరలక్ష్మి ్మ బలపరిచారు. అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ చైర్మన్ అభ్యర్థిగా కట్టా స్వరూపరాణిని 12వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రతిపాదించగా, 11వ వార్డు కౌన్సిలర్ దొంతెబోయిన వెంకటేశ్వర్లు బలపరిచారు. అనంతరం ముందుగా చైర్మన్ ఎన్నికను ఎన్నికల అధికారి నరసింహారావు నిర్వహించారు.అక్షరమాల క్రమంలో నిర్వహించిన ఎన్నికల్లో కట్టా స్వరూపారాణికి 2, 5, 8, 11, 12 వార్డుల బిఆర్ఎస్ కౌన్సిలర్లు తిరుపతి శివకుమారి, కట్టాస్వరూపరాణి, చిలక చిన్న కోటయ్య, దొంతెబోయిన వెంకటేశ్వర్లు, మాదినేని సునీత తో పాటు 10వ వార్డ్ సిపిఎం కౌన్సిలర్ కిన్నెర కృష్ణ, 15వ వార్డ్ సిపిఐ కౌన్సిలర్ నల్లమోతు శైలజ చేతులెత్తి ఓట్లు వేశారు. దీంతో స్వరూపారానికి 7 ఓట్లు లభించాయి. అనంతరం చంద్రకళకు 1, 3, 4, 6, 7, 9, 13, 14, 16, 17, 18, 20 వార్డుల కాంగ్రెస్ కౌన్సిలర్లు మోరు శ్రీకాంత్, బొర్రా ఉమాదేవి, నిమ్మతోట శ్రావణి, కాపా చంద్రకళ, పణితి సైదులు, కట్ల సంతోష్, ముళ్ళపాటి విజయలక్ష్మి ్మ, ధీరావత్ వెంకటేశ్వర్లు, రాచబంటి బలరామయ్య, బత్తుల సుమతి, గోరింట్ల శ్రీదేవి, ఉంద్రు వరలక్ష్మి ్మ తో పాటు 19వ వార్డు స్వతంత్ర కౌన్సిలర్ చింతనిపు సులోచన తమ ఓట్లు వేశారు. అదేవిధంగా ఎక్స్ అఫీషియో సభ్యుడిగా వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ తన ఓటును చంద్రకళకు వేశారు.దీంతో కట్టా స్వరూపరాణిపై కాపా చంద్రకళ 7 ఓట్ల మెజార్టీతో గెలుపొందిందని ఎన్నికల అధికారి ప్రకటించారు. అనంతరం కాంగ్రెస్ నుంచి వైస్ చైర్మన్ అభ్యర్థిగా కట్ల సంతోష్ ను 13వ వార్డు కౌన్సిలర్ ముళ్ళపాటి విజయలక్ష్మి ్మ ప్రతిపాదించగా, 16వ వార్డు కౌన్సిలర్ రాచబంటి బలరామయ్య బలపరిచారు. బీఆర్ఎస్ నుంచి వైస్ చైర్మన్ అభ్యర్థిగా కిన్నెర కృష్ణ పేరును 8వ వార్డు కౌన్సిలర్ చిలక చిన్నకోటయ్య ప్రతిపాదించగా 15 వార్డ్ కౌన్సిలర్ నల్లమోతు శైలజ బలపరిచారు. అయితే వైస్ చైర్మన్ ఎన్నికల్లో కూడా చైర్మన్ ఎన్నిక మాదిరిగానే ఓట్లు రావటంతో కట్ల సంతోష్ 7 ఓట్లతో గెలుపొందినట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. అనంతరం చైర్మన్ గా కాపా చంద్రకళ, వైస్ చైర్మన్ గా కట్ల సంతోష్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి గరిడే నరసింహారావు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.



## బాధిత కుటుంబానికి సర్పంచి అధిక సహాయం

*కారేపల్లి ఫిబ్రవరి 16 ప్రభాత వార్త*

సింగరేణి మండలం దుబ్బతండా గ్రామానికి చెందిన మలోత్ సుశీల ఆదివారం మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న గ్రామ సర దుబ్బతండా గ్రామపంచాయతీ సర్పంచ్ ఆంగోత్ మత్రు నాయక్ కుటుంబ సభ్యులను సోమవారం పరామర్శించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఆంగోత్ మత్రు మాట్లాడుతూ, గ్రామ ప్రజల సంక్షేమం తన ప్రధాన కర్తవ్యం అని తెలిపారు. గ్రామంలో ఆపదలో ఉన్న వ గ్రామపంచాయతీ తరఫున ముందుండి సహాయం చేస్తానని చెప్పారు. మలోత్ సుశీల మరణం గ్రామానికి తీరని లోటని పేర్కొంటూ, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ, తన వంతు సహాయంగా రూ. 5,000/ అందజేసి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గ్రామ ప్రజల పట్ల ఆయన చూపుతున్న సేవాభావం, బాధ్యతాయుత వైఖరి అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని పలువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ నాయకులు హరి, రమేష్, చినేష్, పార్వతి, శ్రీను, శ్రీరాములు, సాములు, లచ్చిరం, విజయ్, సుశీల, రవి, బాబూరావు, బిచ్చు, కొటేష్, భవుసింగ్, నందు తదితరులు పాల్గొన్నారు.



## మూడుసార్లు వార్డు నెంబర్ గా గెలుపొందిన... మాదినేని సునీత

### హ్యాట్రిక్ విజయం ఆమెపై ప్రశంసల జల్లు

*వైరా టౌన్ ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త)*

వైరా మున్సిపాలిటీ తో పాటు, వైరా మేజర్ గ్రామపంచాయితీలో వరుసగా మూడుసార్లు వేర్వేరు వార్డుల్లో పోటీ చేసి ఓ మహిళ కౌన్సిలర్ గా గెలుపొందింది. ఆమె మూడు ఎన్నికల్లో వరుసగా గెలుపొంది హ్యాట్రిక్ విజయం సాధించింది. ఆమె మాదినేని సునీత. వైరా మేజర్ గ్రామపంచాయితీ గా ఉన్నప్పుడు 6వ వార్డులో సునీత గెలుపొందారు. అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ తరపున 2018 మున్సిపాలిటీ ఎన్నికల్లో 5వ వార్డు నుంచి విజయ డంకా మోగించారు. ప్రస్తుతం జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో ఆమె 12వార్డు నుంచి మరోసారి కౌన్సిలర్ గా గెలుపొందారు. ఆమె విజయంలో భర్త మాదినేని ప్రసాద్ కీలకపాత్ర పోషించారు.



వైరా మున్సిపాలిటీ చరిత్రలో వరుసగా మూడోసారి విజయం సాధించిన మాదినేని సునీతకు పలువురు అభినందనలు తెలుపుతున్నారు.

## కేసముద్రం చైర్ పర్సన్ గా సునీఎంపి ఓటుతో దక్కిన పీఠం

*కేసముద్రం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త*

నూతనంగా ఏర్పడిన కేసముద్రం మున్సిపాలిటీ తొలి చైర్ పర్సన్ గా బానోతు సునీత ఎన్నికయ్యారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో 16 వార్డులకు గాను అధికార కాంగ్రెస్ పార్టీ ఎనిమిది వార్డులు గెలుపొందగా ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ ఎనిమిది స్థానాలు గెలిచింది. దీంతో ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ లేక చైర్మన్ ఎన్నిక పై ఉత్కంఠ ఏర్పడింది. కాగా సోమవారం మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించగా ఎక్స్ అఫీషియో సభ్యుడుగా హాజరైన మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి రెండవ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన బానోత్ సునీత కు ఎంపీ తన ఓటు వేయడంతో నూతన మున్సిపాలిటీకి చైర్పర్సన్ గా సునీత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇదిలా ఉండగా వైస్ చైర్మన్ గా అధికార పార్టీకి మెజార్టీ ఉండడంతో 13వ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన డాక్టర్ అల్లం రమ వైస్ చైర్ పర్సన్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన మున్సిపాలిటీలో తమపై నమ్మకంతో ఎన్నుకున్నందుకు ప్రజాపాలనే ధ్యేయంగా మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలందరికీ అండగా ఉంటామని కాంగ్రెస్ ప్రభుత్వంలో కేసముద్రం పట్టణాన్ని మరింత అభివృద్ధి బాటలో నడిపిస్తామన్నారు.ధన్యవాదాలు తెలిపారు.

## పాడిపశువులకు గర్భకోశ వ్యాధులకు గోపాలమిత్ర ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

*వైరా రూరల్ ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*

వైరా మండలం గొల్లనపహాడ్ గ్రామంలోని పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పశువుల గర్భకోష వ్యాధుల ఉచిత వైద్య శిబిరం



సర్పంచ్ ఆళ్ల వెంకట్రావు ఉప సర్పంచ్ వెంపటి రాధా , నాగేశ్వరావు అమరనేని మాధవరావు, చెరుకూరి రాజేంద్రప్రసాద్ వైరా మండలంలో వీరి ఆధ్వర్యంలో సోమవారం పశువైద్య శిబిరాన్ని ప్రారంభించారు సందర్భంగా మండల పశువైద్యాధికారి ఎం రాకేష్ కుమార్ ఆధ్వర్యంలో సకాలంలో పశువులకు కృత్రిమ గర్భధారణ చేయించడం వలన కలిగే లాభదాయక ఆదాయం, ఎక్కువ పాలు దిగుబడి, వాటికి వచ్చు గర్భకోశ వ్యాధుల గురించి సీజనల్ వచ్చు గాలికుంటు వ్యాధుల గురించి గ్రామంలోరైతులకు తగు జాగ్రత్తలు అవగాహన కల్పించడం, గ్రామంలో 25పశువులకు,10చూడి పరీక్షలు,20 దూడలకు మరియు120 గొర్రెలకు నత్తల నివారణ మందులు గర్భకోశ వ్యాధులకు నివారణకు మందులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో వెటర్నరీ పేరాస్ట్ ఆఫ్ డాక్టర్ సురేష్,రాము గోపాల మిత్ర సూపర్వైజర్ ఎస్.కె అబ్దుల్ మీరా, గోపాల మిత్రులు ఎస్.కె కాసిం, ఈ ప్రభాకర్, డి శేషగిరి, ఎస్.కె సుభాని, వెంకయ్య,నరేష్ పాల్గొన్నారు

## భాగ్యనగర్ తండా లోసేవాలాల్ జయంతి వేడుకలు

### హారు నాయక్ ఆధ్వర్యంలో వేడుకలు

*కారేపల్లి: ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*

సింగరేణి మండల పరిధిలోనిభాగ్యనగర్ తండా గ్రామంలో బంజారాల ఆరాధ్యదైవం సేవాలాల్ మహరాజ్ 287 వ జయంతి వేడుకలు



సోమవారం ఘనంగా నిర్వహించారు... ధూప దీప నైవేద్యలతో సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలునిర్వహించారు...బంజారాల ఆరాధ్య దైవం అయిన సేవాలాల్ మహరాజ్ అహింసా వాది అని సేవాలాల్ మహరాజ్ దారిలో యువత నడలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజి జడ్పీటీసీ జగన్ నాయక్, మాజి సర్పంచ్ ఇస్లావత్ బన్సీలాల్, గుగులోత్ భగవాన్ దాస్, ఆలోత్ నందరాజ్, వార్డు సభ్యులు భూక్య కిషన్ నాయక్, గుగులోత్ నాగేశ్వరరావు, దేవి మాజి వార్డ్ సభ్యులు హనుమ నాయకులు మత్రియా, లచ్చు, జిత్త, లావుడియా రాంబాబు, భూక్య రాంకిషోర్, కళ్యాణ్, భూక్య మోతిలాల్, బాణోత్ మంగిలాల్ పవన్, సురేశ్, రాజేష్, రాంజీ, వినోద్ నాయక్, ప్రవీణ్, శశిధర్, శ్రీనాద్, సాయి నాధ్, మురళి, వీరు, బాలు చౌహాన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడిగా తులసిరామ్

*గూడూరు ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*

మండలంలోని అయోధ్య పురం గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ కమిటీ నూతన కార్యవర్గ ఎన్నిక సోమవారం నిర్వహించారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా గుగులోతు తులసిరాం (మాజీ సర్పంచ్) ఎన్నికయ్యారు. అదేవిధంగా ప్రధాన కార్యదర్శిగా నలమాస యాకయ్య, ఉపాధ్యక్షుడిగా అన్నబోయిన దేవేందర్, కోశాధికారిగా వంగపండ్ల మల్లేష్, బిఆర్ఎస్ యూత్ గ్రామ అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా కొరివి సురేష్, బొద్దుల రాకేష్, కార్యదర్శిగా రూపిరెడ్డి భరత్ రెడ్డి లు ఎన్నికయ్యారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు వేం వెంకట కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఈ గ్రామ శాఖ ఎన్నిక నిర్వహించారు.